

## పేదలకు గూడు కల్పించడమే లక్ష్యం

■ ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేష్ ■ గిరిజన లబ్ధిదారులకుత ఇండ్ల మంజూరు పత్రాల అందజేత


# ప్రభాత సమాచారం

https: epaper.
prabhathasamacharam.com

ఆదిలాబాద్ Digital Edition

మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్

■ ఆదివారం । 23 నవంబర్ 2025 । ■ 09 పేజీలు


■ ప్రభాతసమాచారం, ప్రత్యేక ప్రతినిధి

ధర్మ యుద్ధానికి అడవి బిడ్డలు నడుం బిగించారు. చాలాకాలం నుంచి కార్చిచుల్లా రగులుతున్న సమస్యను పరిష్కరించాలని ధర్మ యుద్ధానికి సిద్ధమయ్యారు. చట్టబద్ధతలేని లంబాడాలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలన్న ఏకైక డిమాండ్ తో ఆదివారం ఉట్నూర్‌లో ఆదివాసుల ధర్మ యుద్ధం పేరిట ఆదివాసి సంఘాల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో బహిరంగ సభ నిర్వహిస్తున్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నలుమూలల నుంచి ఆదివాసులు సభకు తరలిరానున్నారు. ఉట్నూర్ లోని ఎంపీడీవో మైదానంలో ఈ బహిరంగ సభ నిర్వహిస్తున్నారు ఆదివాసి 9 తెగల వారిని భారీ ఎత్తున సభకు తరలించేందుకు గత పక్షం రోజుల నుంచి సమన్వయ కమిటీ ప్రచారం నిర్వహించింది. సభకు భారీ ఎత్తున ఆదివాసులు రానుండడంతో పోలీస్ శాఖ అప్రమత్తమైంది. ఉట్నూర్ పట్టణంలో భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా పోలీసులు నిఘా పెంచారు.జిల్లా నలుమూలల నుంచి సభకు ఆదివాసులు వస్తుండడంతో ట్రాఫిక్ సమస్యలు తప్పకుండా ఉట్నూర్ గుండా వెళ్లే చిన్న వాహనాలకు దారి మళ్ళించారు.భారీ వాహనాల రాకపోకలను ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు నిషేధించారు. ట్రాఫిక్ డైవర్షన్... మంచిర్యాల నుంచి ఆదిలాబాద్, ఆదిలాబాద్ నుంచి మంచిర్యాల వెళ్లే భారీ వాహనాలు ఉట్నూర్ కు రాకుండా నిర్మల్ మీదుగా వెళ్లాలని పోలీసులు సూచించారు.

■ నేడు ఉట్నూర్‌లో ధర్మ యుద్ధ మహాసభ
■ భారీగా తరలిరానున్న ఆదివాసులు
■ పటిష్టమైన పోలీసు బందోబస్తు
■ అడగడుగునా పోలీసు నిఘా
■ ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా వాహనాల రాకపోకల దారి మళ్లింపు
■ భారీ వాహనాల రాకపోక సాయంత్రం 6 గంటల వరకు నిషేధం

9లో




# ధర్మ యుద్ధానికి నడుం బిగించిన అడవి బిడ్డలు



09

## అర్హులందరికీ ఇందిరమ్మ మహిళా శక్తి చీరలు

■ ఖానాపూర్ శాసన సభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ ■ మహిళలకు చీరల పంపిణీ

పెంబి, కడెం, దస్తురాబాద్ మండలాలకు చెందిన మహిళలకు 'మహిళా ఉన్నతి తెలంగాణ ప్రగతి' పేరిట ఇందిరమ్మ మహిళా శక్తి చీరలను ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ భోజ్జు పటేల్ శనివారం పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నారని తెలిపారు.

ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా మహిళలకు ఇందిరమ్మ మహిళా శక్తి పేరిట చీరలు అందజేస్తున్నామన్నారు.

## విజ్ఞాన్ పాఠశాలల సేవ ప్రశంసనీయం

■ విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను ప్రోత్సహిస్తే ఉత్తమ ఫలితాలు
■ ప్రత్యేక అవసరాలున్న పిల్లల సంరక్షణ ఓ గొప్ప సేవ..
■ ఆదిలాబాద్ కలెక్టర్ రాజర్షి షా

ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలకు సేవలందించడంలో విజ్ఞాన్ ప్రత్యేక పాఠశాల ప్రతినిధులు చూపుతున్న సేవ భా వన ప్రశంసనీయం అని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. శనివారం విజ్ఞాన్ ప్రత్యేక పాఠశాల ఆధ్వర్యంలో నిర్వహించిన తల్లిదండ్రుల అవగాహన సదస్సులో పాల్గొన్నారు.





09

## జిల్లాలకు కాంగ్రెస్ రథ సారథుల నియామకం

■ ఎమ్మెల్యే వెడ్మ భోజ్జు పటేల్‌కు దక్కిన నిర్మల్ జిల్లా డిసిసి పీఠం
■ ఆదిలాబాద్ జిల్లా డిసిసి అధ్యక్షుడిగా డాక్టర్. నరేష్ జాదవ్
■ ఆసిఫాబాద్ డిసిసి అధ్యక్షురాలిగా సుగుణ
■ మంచిర్యాల పిన్నింటి రఘునాథ్ రెడ్డి

జిల్లా కాంగ్రెస్ కమిటీలకు కొత్త అధ్యక్షులను నియమిస్తూ అఖిల భారత కాంగ్రెస్ పార్టీ ఉత్తర్వులు జారిచేసింది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని నాలుగు జిల్లాకు డిసిసి అధ్యక్షులను నియమించారు. పోస్టుల భర్తీలో గిరిజనులకు ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చారు. నాలు గింటిలో మూడు జిల్లాల్లో గిరిజనులకు అవకాశం ఇచ్చారు. ఈ సారి పాత వారికి కాకుండా కొత్త వారికి అవకాశం ఇచ్చారు. ఎఐసిసి ఆదేశాల మేరకు పార్టీ వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ కార్యకర్తలు ఊహించినట్లుగానే డిసిసి అధ్యక్షుల భర్తీ జరిగింది.



## భగీరథ పైప్ లైన్ లీక్... ఎగిసిపడిన నీరు

## కౌలు రైతులకు సోయా-మొక్కజొన్న కొనుగోళ్లలో సడలింపు





## ప్రత్యేక అవసరాల పిల్లలను
# సంరక్షించడం గొప్ప సేవ

- విజ్ఞాన్ పాఠశాలల సేవ భావన ప్రశంసనీయం
- ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లల కోసం ప్రభుత్వం భవిత కేంద్రం ద్వారా పలు సేవలు
- పిల్లల భవిష్యత్తు విషయంలో శ్రద్ధ తీసుకోవాలి
- ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్, నవంబర్ 22 (ప్రభాత సమాచారం)**

ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలకు సేవలందించడంలో విజ్ఞాన్ ప్రత్యేక పాఠశాల ప్రతినిధులు చూపుతున్న సేవ భావన ప్రశంసనీయం అని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని యోగా భవన్‌లో విజ్ఞాన్ ప్రత్యేక పాఠశాల ఆధ్వర్యంలో నిర్వహించిన తల్లిదండ్రుల అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి, కార్యక్రమాన్ని ప్రారంభించి సరస్వతి దేవి చిత్రపటానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రత్యేక అవసరాలున్న పిల్లలను సంరక్షించడం ఓ గొప్ప సేవ అని పేర్కొన్నారు. ఎటువంటి ప్రత్యేక సపోర్ట్ లేకుండా పిల్లల అభివృద్ధి కోసం కృషి చేస్తున్న సంస్థ ప్రతినిధులు, ఉపాధ్యాయులను అభినందించారు. పిల్లల్లోని లోపాలతో పాటు వారి ప్రతిభను, ఆసక్తులు, నైపుణ్యాలను గుర్తించి ప్రోత్సహిస్తే వారు సమాజంలో సమానంగా ఎదగగలరని చెప్పారు. చదవడం, రాయడం వంటి ప్రాథమిక విద్య నేర్పడం ద్వారా వారు స్వయం సమర్థత సాధించేందుకు సహాయపడుతుందని చెప్పారు. పిల్లల భవిష్యత్తు విషయంలో తల్లిదండ్రులు ఆందోళన చెందకుండా ధైర్యంగా ఉండాలని సూచిస్తూ, ప్రభుత్వం తరఫున అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని భరోసా ఇచ్చారు. ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లల కోసం ప్రభుత్వం భవిత కేంద్రం ద్వారా పలు సేవలు, పథకాలు అమలు చేస్తోందని కలెక్టర్ తెలిపారు. విజ్ఞాన్ ప్రత్యేక పాఠశాలకు రెంట్ పద్ధతిలో స్థలం కేటాయింపు, ఆర్థిక సహాయం వంటి విషయాలపై అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. పిల్లల ఆరోగ్య సదుపాయాల పరంగా రిమ్స్‌లో అన్ని వైద్య సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. ఇటీవల ప్రత్యేకంగా చిన్నారుల కోసం ఉచిత గుండె వ్యాధి వైద్య శిబిరం నిర్వహించామని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి మిల్కా, జిల్లా మిషన్ కోఆర్డినేటర్ యశోద, సైకాలజిస్టు శ్రీహరి, విద్యా కౌన్సిలర్ మహిపాల్, ఉపాధ్యాయురాలు స్వప్న, విద్యార్థులు, తల్లిదండ్రులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# ప్రజలకు సంక్షేమం అందేలా కృషి చేయాలి



- సివిల్ సర్వీసెస్ ఉద్యోగులకు దిశ నిర్దేశం
- ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా



**ఆదిలాబాద్, నవంబర్ 22 (ప్రభాత సమాచారం)**

ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్‌కు చెందిన ఐఆర్ఎస్, ఐఎస్, ఐఆర్ ఎంఎస్, ఐపీఓఎస్, ఐడిఏఎస్, ఐఈఎస్ అధికారులు జిల్లాలో పర్యటనకు వచ్చిన సందర్భంగా శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పర్యటనకు వచ్చిన 14 మంది శిక్షణ అధికారులకు స్వాగతం పలికి వారిని పరిచయం చేశారు. బేల మండలంలోని అవల్‌పూర్ గ్రామం, తలమడుగు మండలంలోని దేవాపూర్, సోనాల మండల కేంద్రంలో మూడు బృందాలుగా విభజించి పర్యటన నిర్వహించనున్నట్లు తెలిపారు. అదనంగా ఆదిలాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని ఒక వార్డులో కూడా క్షేత్ర స్థాయి పరిశీలన చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. గ్రామీణ మౌలిక సదుపాయాలు, ఆరోగ్యం, విద్య, పారిశుద్ధ్యం, వ్యవసాయం, జీవనోపాధి తదితర అంశాలపై శిక్షణ అధికారులు అధ్యయనం చేయనున్నట్లు తెలిపారు. ఆదిలాబాద్ జిల్లా గురించి వివరిస్తూ, జిల్లాలో వివిధ మతాలు, కులాల ప్రజలు సామరస్యంగా నివసిస్తున్నారని అన్నారు. అమలవుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అధ్యయనం చేసి, త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో వాటి నిర్వహణపై పరిశీలన చేయవచ్చని సూచించారు. క్షేత్ర పర్యటనకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని, పర్యటన ముగింపులో తాము చేసిన అధ్యయన ఫలితాలపై సూచనలు ఇవ్వాలని శిక్షణ అధికారులకు కలెక్టర్ సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ రాజేశ్వర్, డీఆర్‌డీఓ రవీందర్, డీపీఓ శ్రీధర్, డీఎంహెచ్ఓ నరేందర్, పరిశ్రమల శాఖ జీఎం పద్మభూషణ్ రాజ్, రీజనల్ ట్రైనింగ్ మేనేజర్ ప్రభాకర్ స్వామి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## లక్ష్యసాధనకు విద్యార్థులు
# నిరంతరం కృషి చేయాలి
### డీఈవో భోజన్న

**కుభీర్, నవంబర్ 22 (ప్రభాత సమాచారం)**


జీవితంలో కొత్త అవకాశాలను అందిపుచ్చుకోవడంతో పాటు అనుకున్న లక్ష్యాలను సాధించడానికి విద్యార్థులు పట్టుదలతో చదవాలని నిర్మల్ జిల్లా విద్యా శాఖ అధికారి దర్శనం భోజన్న సూచించారు. హాజరు రిజిస్టర్లను, స్టాక్‌బుక్‌లను పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం, నాణ్యమైన విద్యను అందించాలని సూచించారు. పదో తరగతిలో వందశాతం ఉత్తీర్ణత సాధించాలని ఆదేశించారు. లక్ష్యాలను చేరుకోవడానికి అవసరమైన జ్ఞాన సముపార్జన, నైపుణ్యాలను సంపాదించ చదవులో క్రమశిక్షణ ఎంతగానో దోహదపడుతుందని విద్యార్థులకు సూచించారు. అనంతరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న కాంప్లెక్స్ సమావేశాలను సందర్శించారు. డీఈవో వెంట ఎంఈవో విజయ్ కుమార్, ఎస్‌వో వాణి, డీఈవో కార్యాలయ అధికారులు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.



## కుభీర్‌ను కమ్మేసిన పొగ మంచు

**కుభీర్, నవంబర్ 22 (ప్రభాత సమాచారం)**

మండలాన్ని గత వారం రోజులుగా పొగ మంచు కమ్మేస్తుంది. ప్రతిరోజు ఉదయం, సాయంత్రం పొగ మంచు కారణంగా వాహనదారులు రోడ్డు వెంబడి దారి కనబడకుండా పోవడంతో ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. కుభీర్ మండలంలో చలి తీవ్రత అధికంగా ఉండడంతో రాత్రి 8 గంటలు దాటితే ఆయా గ్రామాల్లోని ప్రజలు బయటకు రాకుండా ఇంట్లోనే ఉంటున్నారు. వారం, పది రోజులుగా చలి తీవ్రతతో పాటు పొగ మంచు కురుస్తుండడంతో రైతులు ఉదయం వేళలో చేలకు వెళ్లడం మానేశారు. ఎండ వచ్చిన తరువాతనే పొలాల బాట పడుతున్నారు. మండలంలోని రైతులు యాసంగి పంటలైన శనగ, మొక్కజొన్న పంటలను సాగు చేస్తున్నారు. అంతర పంటగా వేసుకున్న కంది పంట పొగ మంచు కారణంగా పురుగు ఉధృతి పెరిగిందన్నారు. పంటలకు అధికంగా చీడపీడలు ఆశించే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



# సీఎంఆర్ సరఫరా వేగవంతం చేయండి





### ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్, నవంబర్ 22 (ప్రభాత సమాచారం)**

జిల్లాలో కస్టమ్ మిల్లింగ్ రైస్ సరఫరాను వేగవంతం చేయాలని కలెక్టర్ రాజర్షి షా మిల్లర్లను ఆదేశించారు. శనివారం కలెక్టర్ ఛాంబర్‌లో నిర్వహించిన సమీక్షా సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, ఇప్పటికే ప్రభుత్వం విధించిన గడువులు ముగుస్తున్న నేపథ్యంలో మిల్లర్లు సన్నబియ్యం మిల్లింగ్, సి.ఎం.ఆర్ సరఫరా పనులను త్వరితగతిన పూర్తి చేయాలని స్పష్టం చేశారు. సమయానికి సి.ఎం.ఆర్ సరఫరా చేయని మిల్లర్లపై చర్యలు తప్పవని హెచ్చరించిన కలెక్టర్, డిసెంబర్ నెలాఖరులోపు వందశాతం సి.ఎం.ఆర్ సరఫరా పూర్తి చేయాల్సిందేనని స్పష్టం చేశారు. ప్రతి వారం సరఫరా పురోగతిపై యాక్షన్ ప్లాన్ రూపొందించి నివేదికలు సమర్పించాలని మిల్లర్లకు ఆదేశాలు జారీ చేశారు. అదేవిధంగా, సన్నబియ్యం పూర్తిగా మిల్లింగ్ చేసి సమయానికి సివిల్ సప్లై గోదాములకు అందజేసేలా తక్షణ చర్యలు చేపట్టాలని జిల్లా పౌర సరఫరాల అధికారులకు సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని, నిర్లక్ష్యం సహించబోమని కలెక్టర్ స్పష్టం చేశారు. సమావేశంలో అదనపు కలెక్టర్ శ్యామలదేవి, జిల్లా పౌర సరఫరాల అధికారి నందిని, సంస్థ జిల్లా మేనేజర్ సుధారాణి, అధికారులు, రైస్ మిల్లర్లు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు

■ రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా ■ దండేపల్లి పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ







**మంచిర్యాల, నవంబర్ 22 (ప్రభాత సమాచారం)**

రోడ్డు ప్రమాద రహిత ప్రాంతం లక్ష్యంగా పోలీస్ శాఖ, అన్ని శాఖలను సమన్వయం చేసుకుని రోడ్డు ప్రమాదా లను నివారించేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతోందని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. శనివారం ప్రమాదాల నివారణ చర్యలలో భాగంగా రామగుండం పోలీస్ కమీషనరేట్ మంచిర్యాల జోన్ వేంపల్లి -ముల్కల బ్రిడ్జి, గుడిపేట వద్ద ఉన్న బ్రిడ్జి, ఇతర ప్రాంతాలలో ఆర్‌బి శాఖ, ఎక్సైజ్, ఆర్టీవో, హైవే ఇంజనీర్ అధికారులు వీరితో పాటు గ్రామ రోడ్డు సేఫ్టీ కమిటీ సభ్యుల సమన్వయంతో కలిసి పర్యటించి గతంలో ప్రమాదాలు జరిగి ప్రాణనష్టం వాటిల్లిన బ్లాక్ స్పాట్‌లను స్వయంగా పరిశీలించారు. ఆయా ప్రాంతాల్లో ప్రమాదాలకు గల సాంకేతిక కారణాలను విశ్లేషించి, తక్షణమే నివారణ చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అలాగే మద్యం సేవించి వాహనం నడపరాదని, చలికాలంలో మంచు వల్ల రోడ్డు స్పష్టంగా కనిపించకపోవడం కూడా ప్రమాదాలకు ఒక కారణమని దానికి తగిన విధంగా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల డీసీపీ భాస్కర్, మంచిర్యాల ఏసీపీ ప్రకాష్, సీఐ అశోక్ కుమార్, రోడ్ సేఫ్టీ ఇన్స్పెక్టర్ రమేష్ బాబు, మున్సిపల్ కమీషనర్ పాల్గొన్నారు.

### దండేపల్లి పోలీస్ స్టేషన్ తనిఖీ...

రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా శనివారం దండేపల్లి పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. డ్యూటీ విధివిధానాలు పోలీసుల ప్రవర్తన నియమావళి. రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా పలు సూచనలు చేశారు. విధుల్లో నిర్లక్ష్యం వహించకుండా శాంతిభద్రతలను పరిరక్షించేందుకు అంకితభావంతో పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డీసీపీ భాస్కర్. ఏసిపి ఆర్ ప్రకాశ్. సిఐ రమణ మూర్తి. ఎస్ఐ తహసినొద్దీన్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

---

యువత మాదక

## ద్రవ్యాలకు బానిసకావొద్దు

**మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల, నవంబర్ 22 (ప్రభాత సమాచారం)**

యువత మాదక ద్రవ్యాలకు బానిస కాకుండా మంచి భవిష్యత్తు నిర్మించుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్‌లో యువతా మేలుకో ఫౌండర్ చాట్లపల్లి పురుషోత్తంతో కలిసి యాంటీ డ్రగ్స్ క్యాంపెన్ కార్యక్రమ సంబంధిత గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ యువత మాదక ద్రవ్యాలకు బానిస కాకుండా మంచి భవిష్యత్తు నిర్మించుకోవాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన "యువతా మేలుకో" యాంటీ డ్రగ్స్ క్యాంపెన్ లో భాగంగా మత్తు పదార్థాల వలన కలిగే నష్టాలపై యువతకు అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. మాదక ద్రవ్యాలు విక్రయించే వారి వివరాలు తెలిస్తే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని, సమాచారం అం దించిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు.



---

## భగీరథ పైప్ లైన్ లీక్... ఎగిసిపడిన నీరు



**నిర్మల్, నవంబర్ 22 (ప్రభాత సమాచారం)**

నిర్మల్ శాసనసభ్యుడు ఏలేటి మహేశ్వర్ రెడ్డి నివాసానికి సమీపంలో గాజులపేటలో మిషన్ భగీరథ పైప్ లైన్ పగలడంతో నీళ్లు ఉధృతంగా ఎగసి పడ్డాయి. రోడ్డు మార్గంలో రాకపోకలు నిలిచిపోయాయి. నీరు ఎగసి పడుతున్న చోట పై నుండి కరెంటు తీగలు ఉన్నాయి. వెంటనే కరెంట్ సరఫరా నిలిపివేశారు. పైప్ లైన్ వాల్వ్ ఇరిగిపోవడం వల్లనే ఈ సంఘటన చోటుచేసుకుంది.

---

## తెలంగాణలో మళ్లీ రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమే



**ఉట్నూర్, నవంబర్ 22 (ప్రభాత సమాచారం)**

మోసపూరిత వాగ్దానాలతో కాంగ్రెస్ ప్రభుత్వం గద్దెనెక్కిందని.. రాష్ట్రంలో మళ్లీ రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్ చార్జి భూక్య జాన్సన్ నాయక్ అన్నారు. ఉట్నూర్ మండలం దంతన్‌పల్లి, బిర్సాయిపేట్ గ్రామాలకు చెందిన దాదాపు 200మంది బీజేపీ, కాంగ్రెస్ నాయకులు, బీఆర్ఎస్ పార్టీలో భూక్య జాన్సన్ నాయక్ సమక్షంలో చేరారు. వారికి గులాబీ ఖండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా జాన్సన్ నాయక్ మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేసిన అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజల గుండెల్లో బీఆర్ఎస్ సుస్థిర స్థానం సంపాదించుకుందన్నారు. అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని, అధికారంలోకి వచ్చి రెండేళ్లయిన కేవలం బీఆర్ఎస్ పార్టీని విమర్శించడం తప్ప అభివృద్ధి చేసింది మాత్రం శూన్యమన్నారు. ఇకనైన చౌకబారు రాజకీయాలు మానుకొని ఇచ్చిన హామీలు అమలు చేయాలన్నారు. భవిష్యత్తులో గ్రామాల అభివృద్ధి కోసం కలిసి కట్టుగా పని చేద్దామని, ఈ చేరికలతో పార్టీ మరింత బలపడుతుందని ప్రజా సమస్యల పరిష్కారానికి బీఆర్ఎస్ పక్షాన అహర్నిశలు కృషి చేస్తామన్నారు.

---



## గ్రామాభివృద్ధితోనే దేశ అభివృద్ధి

**రూ.20 లక్షల నిధులతో నిర్మించిన నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే**

**మహిళాల అభ్యున్నతే లక్ష్యంగా రూ.10 లక్షలతో మహిళా సమైక్య సంఘం భవనానికి శంకుస్థాపన**

**లోకేశ్వరం, నవంబర్ 22 (ప్రభాత సమాచారం)**

మండలంలోని అర్లీ గొడిసెర గ్రామంలో ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులతో దాదాపు రూ. 20లక్షలతో నూతన పంచాయతీ భవన ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించిన ముధోల్ శాసనసభ్యులు పవార్ రామారావు పటేల్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూ. 20లక్షల వ్యయంతో నిర్మించిన నూతన గ్రామ పంచాయతీ కార్యాలయం భవనాన్ని ప్రారంభించారు. గ్రామ పంచాయతీలను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసినప్పుడే రాష్ట్రం, దేశం అభివృద్ధి జరుగుతుందన్నారు. గ్రామాభివృద్ధి కోసం ఎల్లవేళలా కృషి చేస్తానన్నారు. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలను గ్రామ ప్రజలందరికీ చేరే విధంగా కృషి చేస్తామన్నారు. కేంద్ర ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి ఈజీఎస్ ద్వారా నిధులు మంజూరు చేస్తున్నట్లు పేర్కొన్నారు. అనంతరం 10 లక్షల నిధులతో వివో భవనానికి శంకుస్థాపన కార్యక్రమం చేశారు,మరియు రాయ్ పూర్ కాండ్లి గ్రామంలో 12 లక్షల నిధులతో నూతన అంగన్వాడి భవనానికి భూమి పూజ చేశారు.ఈ కార్యక్రమం అర్లీ గొడిసెర మాజీ సర్పంచ్ గంగాధర్,మాజీ ఎంపీటీసీ కదం దత్తు పటేల్.బిజెపి మండల అధ్యక్షులు సాయన్న, లోకేశ్వరం మాజీ సర్పంచ్ మండే శ్రీధర్,బిజెపి మాజీ మండల అధ్యక్షులు జై సాగర్ రావు,సర్పంచ్ మంద శారద భాస్కర్,ఆయా గ్రామాల మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, బిజెపి నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు ఉన్నారు.



---

## లేబర్ కోడ్స్‌కు వ్యతిరేకంగా సీఐటీయూ ఆధ్వర్యంలో రాస్తారోకో

**తాండూర్, నవంబర్ 22 (ప్రభాత సమాచారం)**

కేంద్రంలోని మోదీ ప్రభుత్వం కార్పొరేట్లకు ఊడిగం చేసేలా నాలుగు లేబర్ కోడ్స్ చట్టాన్ని అమలుచేస్తుందని సీఐటీయూ మంచిర్యాల జిల్లా సహాయ కార్యదర్శి దాగాం రాజారాం ఆరోపించారు. లేబర్ కోడ్స్‌కు వ్యతిరేకంగా సీఐటీయూ ఆధ్వర్యంలో శనివారం తాండూర్ మండల కేంద్రం ఐబీ జాతీయ రహదారిపై కార్మికులతో కలిసి రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా రాజారాం మాట్లాడుతూ కార్మిక సంఘాలు, ప్రతిపక్షాల అభ్యంతరాలను భేఖాతరు చేస్తుందని విమర్శించారు. కార్మికులు అనేక త్యాగాలు, ఆందోళనాలు, పోరాటాల ఫలితంగా సాధించుకున్న కార్మిక చట్టాలను కాలగర్భంలో కలిసివేశారని ఆవేదన వ్యక్తం చేశారు. పదేళ్లుగా చట్టాలను నిర్వీర్యం చేయాలని చూస్తున్న మోదీ ప్రభుత్వం కార్మికుల ఆందోళనలకు భయపడుతూ వెనకడుగు వేస్తువచ్చిందని ఆరోపించారు. బిహార్‌లో ఎన్డీయే కూటమికి మెజార్టీ రావడంతో కేంద్రంలో కార్పొరేట్ అనుకూల విధానాల అమలు వేగవంతమైందని దుయ్యబట్టారు. దానిలో భాగంగానే 29 కార్మిక చట్టాలను రద్దు చేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్‌లను అమల్లోకి తెచ్చిందని విమర్శించారు. ఈ సందర్భంగా పోలీసులు జోక్యం చేసుకుని సీఐటీయూ నాయకులను అదుపులోకి తీసుకున్నారు. కార్యక్రమంలోసీఐటీయూ లీలా రాణి, విజయలక్ష్మి, లక్ష్మి, ఉరడీ సరిత, సీహెచ్ రవీందర్, రాజా, వెంకటరమణారావు, ధరణి బుచ్చయ్య, లింగయ్య, చందు, మేడి ఎల్లయ్య, దుర్గం నానయ్య, వేల్పుల శంకర్, చదువుల వెంకటేశం, కార్మికులు పాల్గొన్నారు.



# కౌలు రైతులకు సోయా-మొక్కజొన్న కొనుగోలులో సడలింపు

**ఆన్‌లైన్ ఓటీపీ విధానంతో విక్రయం**

**ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా**





**ఆదిలాబాద్, నవంబర్ 22 (ప్రభాత సమాచారం)**
కౌలు రైతుల కోసం ప్రభుత్వం పెద్ద ఎత్తున సదుపాయాలు కల్పిస్తోందని జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలిపారు. శనివారం కలెక్టరేట్‌లో వ్యవసాయ, ఉద్యాన, మార్కెటింగ్ శాఖలతో సమీక్ష నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కౌలు రైతులు పత్తితోపాటు సోయాబీన్, మొక్కజొన్న పంటలను కూడా ఓటీపీ విధానంతో విక్రయించుకునే అవకాశం కల్పించామని తెలిపారు. ఈ విషయాన్ని ప్రతి మండలంలో రైతులకు చేరేలా విస్తృత ప్రచారం చేయాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. ఎకరాకు 7 క్వింటాళ్లకుపైగా దిగుబడి వచ్చిన రైతులకు 12 క్వింటాళ్ల వరకు అమ్మేలా ఏఈఓలు నిర్ధారించాలి అని అన్నారు. డిజిటల్‌గా నమోదు కాని కౌలు రైతులకు మద్దతు ధరతో పంటల విక్రయం చేసుకునేందుకు ప్రభుత్వం ప్రత్యేక అనుమతి ఇచ్చిందని కలెక్టర్ తెలిపారు. ఆర్‌ఎస్ఎస్ పోర్టల్‌లో నమోదైన రైతుల వివరాలు నేరుగా అగ్రి పోర్టల్‌కు లింక్ చేశామని వెల్లడించారు. మార్కెట్‌కు వచ్చినపుడు రైతులు ఆధార్, బ్యాంక్ పాస్‌పుస్తకం వివరాలను పోర్టల్‌లో పొందుపరిచి నమోదు చేయాలని, తర్వాత బయోమెట్రిక్ ధృవీకరణ ఆధారంగా పంట కొనుగోలు చేసి తక్కట్టు పత్రం జారీ అవుతుందని చెప్పారు. కౌలు రైతులు రైతు భరోసా ఆన్లైన్ వ్యవస్థ ద్వారా మార్క్‌ఫెడ్ కొనుగోళ్లకు అనుసంధానమైందని తెలిపారు. రైతులు వ్యవసాయ అధికారులను సంప్రదించి తమ వివరాలు నమోదు చేయించుకోవాలని సూచించారు. సందేహాల నివృత్తికి 6300001597 నంబర్‌కు కాల్ చేయాలని సూచించారు. జిల్లాలో వ్యవసాయ యంత్రాంగం కోసం 5,193 వ్యవసాయ పనిముట్లకు రూ. 380 లక్షలు మంజూరు చేశామని కలెక్టర్ తెలిపారు. సన్న, చిన్నకారు, ఎస్సీ-ఎస్టీ మహిళా రైతులకు 50 శాతం సబ్సిడీ, ఇతరులకు 40 శాతం సబ్సిడీపై రోటావేటర్లు, కల్టివేటర్లు, బ్యాటరీ స్ప్రేయర్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. దరఖాస్తులు తక్కువగా ఉన్న మండలాల్లో ప్రచారం పెంచాలని ఆదేశించారు. రైతుల ఆదాయం పెంచడం, ఆధునిక వ్యవసాయం ప్రోత్సహించడం ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఆయిల్ ఫామ్ లక్ష్యం సమిష్టిగా పూర్తి చేయాలని, సమగ్ర ఉద్యాన మిషన్ లక్ష్యం లోగా జనవరిలోగా పూర్తి చేయాలని అన్నారు. కూరగాయల నారు లక్ష్యం డిసెంబరులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. అదనంగా 2,000 స్ప్రింక్లర్ సెట్లు పొందేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదన పంపాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్, ఉద్యాన అధికారి నర్సయ్యతో పాటు విభాగాధికారులు, తదితరులు పాల్గొన్నారు.



### సమస్యలను పరిష్కరించాలని
## అధికారులకు వినతి

**ముథోల్, నవంబర్ 22 (ప్రభాత సమాచారం)**
బైంసా పట్టణంలోనీ పలు వార్డులలో మురికి కాల్వల పై ఉన్న బెడ్లు విరిగిపోయి ప్రమాదకరంగా మారాయని.. 14, 15 వార్డులో విద్యుత్ స్తంభాలకు విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని మున్సిపల్ ఇన్ చార్జి డీఈలకు శనివారం బీజేపీ నాయకులు వినతి పత్రం అందించారు. కోతుల బెడదను సైతం నివారించాలని ఫారెస్ట్ రేంజ్ అధికారికి వినతి పత్రం అందించారు. ఈ వినతి పత్రం అందించిన వారిలో కాసరోల్ల ప్రవీణ్, బండారి దిలీప్, కారగిరి గోవర్ధన్, చొప్పరి వెంకటేష్, కతిగాం యోగేష్, కత్తిగాం రాజు, అందెల గంగాధర్, అయిటి రాజు, సిరాల లక్ష్మణ్ ఉన్నారు.

## కల్లాల వద్ద రైతులకు అవగాహన

**ఖానాపూర్, నవంబర్ 22 (ప్రభాత సమాచారం)**
రైతులు పంటను నూర్పిడి చేస్తున్న సమయంలో కల్లాల వద్ద రైతులు తమ కంటి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని చిత్ర మిషన్ ఐ కేర్ ఫౌండర్, చైర్మన్ ఏసుదాస్ రెడ్డి మల్ల అన్నారు. శనివారం మండలంలోని పాత తర్లపాడు, మేడంపల్లి, గ్రామాలలో రైతు కల్లాల వద్ద కంటి ఆరోగ్య అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కంటి ఆరోగ్యం, రక్షణ కోసం తీసుకోవాల్సిన పలు జాగ్రత్తలు సూచనలు చేశారు. కంటి చూపు సరిగా ఉంటే జీవితంలో ఎలాంటి పరిస్థితి అయినా ఎదుర్కోవచ్చునని సూచించారు. ఆయన వెంట సంతోష్ ,మల్లేష్, రైతులు ఉన్నారు.



# కుభీర్ ఉన్నత పాఠశాలలో బ్యూటీషియన్ కోర్సు ప్రారంభం

**కుభీర్, నవంబర్ 22 (ప్రభాత సమాచారం)**
మండల కేంద్రమైన కుభీర్ ఉన్నత పాఠశాలలో వృత్తి విద్యా విభాగం నుండి మంజూరు అయిన బ్యూటీషియన్ కోర్సు మెటీరియల్, ఇన్స్ట్రక్టర్ అందుబాటులోకి రావడంతో శనివారం పాఠశాలలో కోర్సు కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన మండల విద్యా అధికారి విజయ్ కుమార్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సురేష్, కుభీర్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంగాధర్ కోర్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, బ్యూటీషియన్ వృత్తి విద్యా కోర్సు ముఖ్యంగా బాలికల భవిష్యత్‌కి ఎంతో ఉపయోగకర మని, ఈ కోర్సు ద్వారా విద్యార్థినులు నైపుణ్యాలను, జీవనోపాధి సంపాదించే



అవకాశాలు పెరుగుతాయని అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో ఇన్స్ట్రక్టర్ శివజ్యోతి, ఉపాధ్యాయులు, కాంప్లెక్స్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### భారతీయుల్లో దేశభక్తిని నింపిన
# గేయం వందేమాతరం

**నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి**



**నిర్మల్, నవంబర్ 22 (ప్రభాత సమాచారం)**
స్వాతంత్ర్య ఉద్యమంలో కోట్లాది మంది భారతీయుల్లో 'వందేమాతరం' గేయం దేశభక్తిని నింపిందని బీజేఎల్పీ నేత, ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి అన్నారు. భారత జాతీయ గేయం వందేమాతరం 150 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా శనివారం నిర్మల్ జిల్లా కేంద్రంలోని సోఫీనగర్ లో గల తెలంగాణ బాలికల గురుకుల పాఠశాల, కళాశాలలో సామూహిక వందేమాతరం గేయాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. విద్యార్థులతో కలిసి వందే మాతరం" గేయం సామూహిక గేయాలాపన వేడుకలో పాల్గొనడం ఆనందంగా ఉందని అన్నారు. బంకించంద్ర చటర్జీ జ్ఞాపకార్థం, యువతలో దేశభక్తిని పెంపొందించేందు కు వందేమాతర 150 సంవత్సరాల వేడుకలు దేశవ్యాప్తంగా నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. వందేమాతర గేయం స్ఫూర్తితో స్వాతంత్ర్యోద్యమంలో బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా ప్లవాకారులు పోరాటం చేశారని పేర్కొన్నారు. స్థానిక గురుకుల పాఠశాలలో అన్ని మౌలిక సదుపాయాలతో పాటు నాణ్యమైన విద్య అందుతుందని విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయిలో నిలవాలని ఆకాంక్షించారు. పాఠశాల అభివృద్ధి కోసం నిధులు కేటాయించేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. 10వ తరగతి విద్యార్థిని శ్రీజ అర్ధగంటలో ఎమ్మెల్యే చిత్రపటాన్ని వేసి బహూకరించారు. అనంతరం ఖేలో ఇండియా పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి మెడల్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి భోజన్న, పాఠశాల ప్రిన్సిపల్ డేనియల్, బీజేపీ నాయకులు రావుల రాంనాథ్, మేడిసెమ్మ రాజు, సత్యం చంద్రకాంత్, విలాస్, కార్తీక్, సాయితో పాటు తదితరులు పాల్గొన్నారు.



### పీహెచ్‌సీని తనిఖీ చేసిన
## డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో

**జన్నారం, నవంబర్ 22 (ప్రభాత సమాచారం)**
మండల కేంద్రంలోని పీహెచ్‌సీని జిల్లా డిప్యూటీ డిఎం మైండేట్‌లో సుధాకర్ నాయక్ శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆస్పత్రి సిబ్బందికి ఏఎన్ఎం ఆశా కార్యకర్తలకు పలు సూచనలు సలహాలు చేశారు. టీబీ, ఫైలేరియా, లెప్రసి, సికిల్‌సెల్ వ్యాధులపై ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బందికి అవగాహన కల్పించారు. ప్రజలకు టీబీపై అవగాహన కల్పించాలని టిబి లక్షణాలను ఉన్న కేసులను గుర్తించి ఆస్పత్రికి పంపించాలని, ఫైలేరియా వ్యాధులను, లేప్రసి వ్యాధులను క్షేత్ర స్థాయిలో గుర్తించి ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. కార్యక్రమంలో డాక్టర్ ఉమాశ్రీ, డాక్టర్ లక్ష్మి, శ్రీనివాస్ హెచ్‌ఈఓ, లక్ష్మి సూపర్వైజర్ హెల్త్ అసిస్టెంట్లు ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

### నూతన లేబర్ కోడ్స్ రద్దు
## చేయాలని నిరసన

**లక్షెట్టిపేట, నవంబర్ 22 (ప్రభాత సమాచారం)**
పట్టణంలోని ఉత్కూర్ చౌరస్తా, ప్రభుత్వ ఆసుపత్రి వద్ద సీఐటీయూ ఆధ్వర్యంలో శనివారం నూతన లేబర్ కోడ్స్ నోటిఫికేషన్ ను రద్దు చేయాలని నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేసి నోటిఫికేషన్ ప్రతులు దగ్ధం చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శిదుంపల రంజిత్ కుమార్ మాట్లాడుతూ... కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కేంద్రంలోని నరేంద్ర మోడీ బీజేపీ ప్రభుత్వం కార్మిక చట్టాలను రద్దుచేసి కార్పొరేట్లకు, పెట్టుబడిదారులకు లాభాలు తెచ్చే విధంగా లేబర్ కోడ్స్ అమలుకు నోటిఫికేషన్ జారీ చేసిందన్నారు. ఇది అత్యంత దుర్మార్గం, కార్మికుల మెడలకు ఉరితాళ్లుగా ఈ లేబర్ కోడ్స్ ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కనికరపు అశోక్, మాజీ సీఐటీయూ నాయకులు చంద్రయ్య, హామలి సంఘం అధ్యక్షులు, రమేష్, రాజన్న, మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.



# యాంటీ బయోటిక్స్ వాడకంపై అవగాహన ర్యాలీ

**ఆదిలాబాద్, నవంబర్ 22 (ప్రభాత సమాచారం)**
'ప్రపంచ యాంటీ మైక్రోబయల్ రెసిస్టెన్స్ అవగాహనవారం' ను పురస్కరించుకొని శనివారం రిమ్స్ మైక్రో బయాలజీ విభాగం, వైద్యశాఖ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ.. రిమ్స్ నుంచి కలెక్టరేట్ చౌరస్తా వరకు కొనసాగింది. అనంతరం రిమ్స్ డైరెక్టర్ రాథోడ్ జైసింగ్ మాట్లాడుతూ.. యాంటీబయోటిక్స్ వాడకం వల్ల ఏర్పడే దుష్పరిణామాలపై అవగాహన కల్పించేందుకు ఈ ర్యాలీ నిర్వహించామన్నారు. అధికంగా యాంటీబయోటిక్స్ వినియోగంతో ప్రజల ఆరోగ్యంపై చెడు ప్రభావం చూపుతుందన్నారు. వైద్యుల సూచనల మేరకు వాటిని వినియోగించాలన్నారు. ఈ ర్యాలీలో రిమ్స్ డిప్యూటీ సూపరింటెండెంట్




దీపక్ పుష్కర్, ఎన్సీడీ కార్యక్రమాధికారి శ్రీధర్ పాల్గొన్నారు.

# రిజర్వేషన్లపై అధికారుల కసరత్తు

**సర్పంచ్, వార్డు స్థానాల రిజర్వేషన్ల ఖరారుపై కసరత్తును వేగిరం చేసిన అధికారులు**

**ఆసిఫాబాద్, నవంబర్ 22 (ప్రభాత సమాచారం)**
గ్రామపంచాయతీల ఎన్నికల రిజర్వేషర్లపై అధికారులు కసరత్తులు చేపడుతున్నారు. గ్రామపంచాయతీ ఎన్నికల రిజర్వేషన్‌లపై ప్రభుత్వం శనివారం జీవో విడుదల చేసింది. సర్పంచ్, వార్డు సభ్యుల రిజర్వేషన్ల విధివిధానాలను ఖరారు చేస్తూ జీవో ఇచ్చింది. రిజర్వేషన్లు 50 శాతం మించకుండా మార్గదర్శకాలను జారీ చేసింది. కులగణన ఆదారంగా ఎస్సీ, ఎస్టీ, బీసీలకు రిజర్వేషన్ ఖరారు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఆర్డీవోలు సర్పంచ్ పదవులకు రిజర్వేషన్లు ఖరారు చేయనుండగా, ఎంపీడీవోలు వార్డు సభ్యుల రిజర్వేషన్లు ఖరారు చేయనున్నారు. రాజకీయ పార్టీల నాయకుల సమక్షంలో లాటరీ ద్వారా మహిళ రిజర్వేషన్లను ఖరారు చేయనున్నారు. దీంతోఓ జిల్లాలోని 15 మండలాల్లో అధికారులు రిజర్వేషన్లపై కసరత్తులు చేపడుతున్నారు.

**జిల్లాలో 335 గ్రామపంచాయతీలు....**
జిల్లాలో 335 గ్రామపంచాయతీలు ఉన్నాయి. వీటి పరిధిలో 2, 874 వార్డులు ఉన్నాయి. జిల్లాలోని 15 మండలాల్లో మొత్తం 3,53,895 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో 1,76,606 మంది పురుషులు, 1,77,269 మంది మహిళలు, 20 మంది ఇతరులు ఉన్నారు. జిల్లా అధికార యంత్రాంగం ఇప్పటికే పంచాయతీలు, వార్డుల వారిగా ఓటరు జాబితాను ప్రకటించింది. ప్రభుత్వం తాజగా ఎన్నికల రిజర్వేషన్లపై జీవో విడుదల చేయడంతో సర్పంచ్, వార్డు స్థానాల రిజర్వేషన్ల ఖరారుపై అధికారులు కసరత్తును వేగిరం చేశారు. గతంలో బీసీలకు 42 శాతం ప్రతిపాదికంగా రిజర్వేషన్లు ఖరారు చేయగా జిల్లాలోని 335 గ్రామపంచాయతీలలో 198 ఎస్టీలకు, 32 ఎస్సీలకు, 67 బీసీలకు, 38 జనరల్ స్థానాలకు రిజర్వేషన్లను కేటాయించారు. అలాగే 2874 వార్డు స్థానాలకు గాను 1292 ఎస్టీలకు, 226 ఎస్సీలకు, 534 బీసీలకు, 822 జనరల్ స్థానాలకు రిజర్వేషన్లను గతంలో ఖరారు చేయడం జరిగింది. తాజాగా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ప్రకారం బీసీల రిజర్వేషన్ స్థానాలు తగ్గి జనరల్ స్థానాలు పెరిగే అవకాశాలు ఉన్నాయి. ఎస్టీ, ఎస్సీ స్థానాలు యధావిదిగానే ఉండనున్నట్లు తెలుస్తోంది. దీంతో గతంలో రిజర్వేషన్ అనుకూలించిన స్థానాలలో మార్పులు, చేర్పులు జరిగే అవకాశాలు ఉన్నాయి.






## యూరియా తగిన మోతాదులో వాడాలి

### డిఎఓ అంజిప్రసాద్

**ముథోల్, నవంబర్ 22 (ప్రభాత సమాచారం)**
రైతులు యూరియా తగిన మోతాదులో వాడాలని జిల్లా వ్యవసాయ అధికారి అంజిప్రసాద్ అన్నారు. మండలంలోని కారేగాం గ్రామంలోని రైతు వేదికలో శనివారం స్పిక్, గ్రీన్‌స్టార్ ఆధ్వర్యంలో రైతుల కోసం ఏర్పాటు చేసినశిక్షణ సదస్సులో పాల్గొని మాట్లాడారు. యూరియాను తగిన మోతాదులో మాత్రమే వాడాలని సూచించారు .అధికంగా వాడితే నేల సారాన్ని దెబ్బతీసే ప్రమాదం ఉందని హెచ్చరించారు. అందుకే నానో యూరియా వినియోగాన్ని ప్రోత్సహించాలని అన్నారు. అలాగే రైతులు పంట మార్పిడి తప్పకుండా పాటించి నేల ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కోరారు. పంటల సంరక్షణ, ఎరువుల వినియోగం, ఆధునిక సాగు పద్ధతులపై అధికారులు రైతులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రచన, హరికృష్ణ, ఎఇఓ ప్రవీణ్ ,స్పిక్ రీజినల్ మేనేజర్ శివ, పిఎసిఎస్ సిఈఓ సాయి రెడ్డి, మ్యాక్స్ చైర్మన్ నర్సారెడ్డి ,తదితరులు పాల్గొన్నారు.

## డే వాచ్ మెన్ పోస్టుకు దరఖాస్తులు ఆహ్వానం

**మంచిర్యాల, నవంబర్ 22 (ప్రభాత సమాచారం)**
మంచిర్యాలలోని అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్‌లో ఖాళీగా ఉన్న డే వాచ్ మెన్ పోస్టుకు కాంట్రాక్టు పద్ధతిలో పనిచేసేందుకు అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని డీఈఓ యాదయ్య సూచించారు. 10వ తరగతి లేదా సెక్యూరిటీ ఏజెన్సీ నుంచి శిక్షణ సర్టిఫికెట్ కలిగిన వారు అర్హులని పేర్కొన్నారు. 24 నుంచి 27వ తేదీ 5 గంటల లోపు దరఖాస్తు చేసుకోవాలని వెల్లడించారు.

## పౌన్కల్, జన్నారం పేదలకు స్థలాలివ్వాలి

**జన్నారం, నవంబర్ 22 (ప్రభాత సమాచారం)**
జన్నారం మండలంలోని పొన్కల్, జన్నారం గ్రామపంచాయతీ పరిధిలోని గ్రామీణ నిరుపేదలకు స్థలాలను కేటాయించాలని గ్రామీణ పేదల సంఘం రాష్ట్ర నాయకుడు నేతావత్ రాందాస్, జిల్లా అధ్యక్షుడు ఎల్లయ్య డిమాండ్ చేశారు. శనివారం బస్టాండ్ నుంచి తహశీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి డిప్యూటీ తహశీల్దార్ రామ్మోహన్ రావుకు వినతిపత్రాన్ని సమర్పించారు. నిరుపేదల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని వారు కోరారు. సందర్భంగా వారు మాట్లాడుతూ జన్నారం గ్రామపంచాయతీ పరిధిలోని సర్వే నెంబర్ 72,73, 74 లలో దాదాపు 3 ఎకరాల ప్రభుత్వ అసైన్డ్ భూమి ఉందన్నారు. ఈ భూమిని ఇల్లు లేని నీరుపేదలకు కేటాయించాలని గతంలో ఎన్నోసార్లు కలెక్టర్ తహసీల్దార్ వినతి పత్రం అందించిన వారు స్పందించలేదన్నారు. అందుకే శనివారం తెల్లవారుజామున ఆ స్థలంలో ఇల్లు లేని నిరుపేదలు గుడిసెలు వేసుకోవడం జరిగిందన్నారు.. ఆ భూమిలో ఇవ్వడానికి కుదరకపోయినా నిరుపేదలను దృష్టిలో ఉంచుకొని మరెక్కడ ఇచ్చిన ప్రభుత్వం అధికారులు ఇచ్చిన స్థలంలోనే గుడిసెలు వేసుకోవడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ఇంటి స్థలం లేని నిరుపేదలకు ఇంటి స్థలం ఇవ్వకపోతే గ్రామీణ పేదల సంఘం ఆధ్వర్యంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అంతట పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరిస్తున్నామన్నారు. కార్యక్రమంలో గ్రామీణ పేదల సంఘం జిల్లా నాయకులు వేముల నరసయ్య రాజమౌళి ఇల్లు లేని నిరుపేదలు మహిళలు పాల్గొన్నారు.



## బెల్లంపల్లి మండలానికి ఖరారైన రిజర్వేషన్లు




**బెల్లంపల్లి, నవంబర్ 22 (ప్రభాత సమాచారం)**
గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వ యంత్రాంగం సర్వం సిద్ధమవుతోంది. తాజాగా పంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్ కు మరో రెండు రోజులు మాత్రమే సమయం ఉంది. డెడికేటెడ్ కమిషన్ ఇచ్చిన నివేదికకు తెలంగాణ క్యాబినెట్ ఆమోదం తెలపడంతో వార్డు మెంబర్లు, సర్పంచుల స్థానాలకు రిజర్వేషన్లు విధివిధానాలు ఖరారయ్యాయి. బెల్లంపల్లి మండలంలోని 17 గ్రామపంచాయతీలకు సర్పంచ్ ఎన్నికలకు రిజర్వేషన్లు ఖరారు కావడంతో నేతల్లో సర్వత్రా మొదలైంది. ఆకెనపల్లి (ఎస్సీ జనరల్), అంకుశం(ఎస్సీ మహిళ), బట్వాన్పల్లి (జనరల్), బుచ్చయ్య పల్లి (జనరల్), పెద్ద బూద (జనరల్), చిన్న బూద (జనరల్), చాకేపల్లి (ఎస్ టి మహిళ), చంద్రవెల్లి (ఎస్సీ జనరల్), దుగ్నేపల్లి (జనరల్ మహిళ), గురజాల (బీసీ జనరల్), కన్నాల(ఎస్సీ జనరల్), లంబడి తండా(జనరల్), లింగాపూర్ (జనరల్ మహిళ), మాల గురజాల (జనరల్ మహిళ), పాత బెల్లంపల్లి (బీసీ మహిళ), పెరికపల్లి (ఎస్టి జనరల్), సోమగూడెం(ఎస్సీ మహిళ)లకు కేటాయించారు. స్థానిక ఎన్నికలలో రిజర్వేషన్లు 50 శాతం దాటవద్దని ప్రభుత్వం విడుదల చేసిన జీవో పట్ల బీసీలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని ప్రభుత్వం మోసం చేసిందని ఆందోళన చెందుతున్నారు. బెల్లంపల్లి మండలంలో స్థానిక సంస్థల్లో కేవలం రెండు స్థానాలు మాత్రమే బీసీలకు కేటాయించడం పట్ల అసహనం వ్యక్తం అవుతుంది.




## నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలి

**ముథోల్, నవంబర్ 22 (ప్రభాత సమాచారం)**
కుంటాల మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల కళాశాలలో ఇన్వెస్టర్ సెర్మని కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎస్ఐ అశోక్ ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులకు నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలని సూచించారు. పాఠశాల హెడ్ బాయ్ హెడ్ గర్ల్ హౌసెస్ ఏర్పాటు చేయడం జరిగిందని ప్రిన్సిపల్ ఏత్రాజ్ రాజు తెలిపారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్సై అశోక్, పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి కుస్తీ పోటీలకు గురుకుల విద్యార్థులు



**లక్షెట్టిపేట, నవంబర్ 22 (ప్రభాత సమాచారం)**
తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల లక్షెట్టిపేటలో చదువుతున్న విద్యార్థినిలు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నటు వంటి రాష్ట్రస్థాయి అండర్ 17 కుస్తీ పోటీలకు ఎంపికై నట్లు పాఠశాల ప్రధానోపాధ్యారాలు కె.రమా కళ్యాణి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... ఈనెల 4న ఇందిరా ప్రియదర్శిని స్టేడియం అదిలాబాదులో నిర్వహించిన జోనల్ స్థాయి కుస్తీ పోటీలలో లక్షెట్టిపేట గురుకుల విద్యార్థినులు జి భువనేశ్వరి, టీ అక్షర, సిహెచ్ హారిక, ఎం స్వర్ణలత, పావని, వర్షిత ప్రతిభ కనపరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారని తెలిపారు. ఈ రాష్ట్ర స్థాయి పోటీలు ఈనెల 23,24 న హైదరాబాద్ లోని ఖాదర్ పహీల్వన్ రేజిలింగ్ క్లబ్ బాజర్గాట్‌లో నిర్వహిస్తున్నారని తెలిపారు. పీఈటీలు రమాదేవి, మమత, విద్యార్థులను పాఠశాల యాజమాన్యం అభినందించారు.

## బంగారు పతకం సాధించిన ఏడుకొండలకు సీఎం సన్మానం

**బెజ్జూర్, నవంబర్ 22 (ప్రభాత సమాచారం)**
ఒడిశాలో జరిగిన జాతీయ స్థాయి రెజ్లింగ్ పోటీలలో బంగారు పతకం సాధించిన బెజ్జూర్ మండలం ముంజంపల్లికి చెందిన తొర్రేమ్ ఏడుకొండలను శనివారం సీఎం రేవంత్ రెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా ఏడుకొండలకు సీఎం రేవంత్ రెడ్డి ప్రశంసాపత్రం అందజేసి సన్మానించారు.

## రాష్ట్రస్థాయి క్రీడలకు కోహినూర్ (కే) విద్యార్థినిలు




**జైనూర్, నవంబర్ 22 (ప్రభాత సమాచారం)**
జోనల్ లెవెల్ గిరిజన క్రీడా పోటీల్లో ప్రతిభ కనబరిచి, రాష్ట్రస్థాయి క్రీడలకు కోహినూర్ (కే) ప్రభుత్వ ఆశ్రమ ఉన్నత పాఠశాల (బాలిక), సిర్పూర్ (ఉ) మండలం విద్యార్థినిలు ఎంపికయ్యారు. ఈ విషయాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు పూసం నాందేవ్ తెలిపారు.కబడ్డీ సీనియర్ విభాగంలో కె. మంజుల (9వ తరగతి), వాలీబాల్ జూనియర్ విభాగంలో పి. పుల్లవంతి, కె. లక్ష్మి (8వ తరగతి), ఖోఖో సీనియర్ విభాగంలో ఎం. గౌరు (9వ తరగతి), క్యారం జూనియర్ విభాగంలో జి. లావణ్య, ఎస్. శిరీష (8వ తరగతి), చెస్ జూనియర్ విభాగంలో ఎం. లావణ్య (7వ తరగతి), అథ్లెటిక్స్ సీనియర్ విభాగంలో జి. రమేశ్వర్ (9వ తరగతి), జూనియర్ విభాగంలో హెచ్‌కే. గౌరు, ఎస్. శ్రీమలరాణి (6వ తరగతి), హైజంప్ సీనియర్ విభాగంలో హెచ్‌కే. దుర్గాదేవి (9వ తరగతి) రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొననున్నారు. మొత్తం 13 మంది విద్యార్థినిలు రాష్ట్ర స్థాయిలో పోటీలకు ఎంపిక కావడం పాఠశాలకి గర్వకారణమని ప్రధానోపాధ్యాయులు పేర్కొన్నారు. ఎంపికైన విద్యార్థినిలను జైనూర్ ఏటిడిఓ శ్రీనివాస్ అభినందించి మెమెంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల పీడీ కనక వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయులు లక్ష్మణ్ రావు, పూల్ సింగ్, మాధవి, లక్ష్మి, భాగ్యలక్ష్మి, అరుణ, అరవింద్, శశికళ, దన్లాల్, పారుబాయి తదితరులు పాల్గొన్నారు.



## అస్మిత అథ్లెటిక్ లీగ్‌లో గురుకుల విద్యార్థుల ప్రతిభ

**సారంగాపూర్, నవంబర్ 22 (ప్రభాత సమాచారం)**

జిల్లా స్థాయి అస్మిత అథ్లెటిక్ పోటీల్లో జామ్ సాంఘిక సంక్షేమబాలికల గురుకుల పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి వివిధ విభాగాలలో బహుమతులు గెలుపొందారు. దీనిలో భాగంగా రిషిక జావలిన్ త్రోలో గోల్డ్ మెడల్, రక్షిత జావలిన్‌త్రోలో సిల్వర్ మెడల్, డిస్క్ త్రోలో సిల్వర్ మెడల్, అనుష్క 600 మీటర్స్ రన్నింగ్‌లో కాంస్య పతకాన్ని సాధించారు, అలాగే జగశ్రీ బాస్కెట్ బాల్‌లో రాష్ట్రస్థాయి పోటీలకు ఎన్నికయ్యారు. వివిధ విభాగాల్లో పథకాలు సాధించిన విద్యార్థినులను, పిఈటి సుస్మిత, పీడీ సుప్రియలను, కళాశాల ప్రిన్సిపాల్ బి.సంగీత అభినందించారు.

## లబ్ధిదారులకు చీరల పంపిణీ



**దండేపల్లి, నవంబర్ 22 (ప్రభాత సమాచారం)**

మండలంకేంద్రంలో శనివారం లక్ష్మీ మండల సమైక్య సంఘం ఆధ్వర్యంలో మహిళలకు చీరలు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో లక్సెట్టిపేట మార్కెట్ కమిటి చైర్మెన్ దాసరి ప్రేమ్ చంద్ మాజీ ఎంపీటీసీ ముత్యాల శ్రీనివాస్. జిల్లా శామైక్య అధ్యక్షురాలుఅనిత ఐకేపీ ఏపీఎం లక్ష్మి తదితరులు పాల్గొనారు.

## 112సర్వే నంబర్ భూమిని పేదలకు కేటాయించాలి



**బెల్లంపల్లి, నవంబర్ 22 (ప్రభాత సమాచారం)**

బెల్లంపల్లి మండలంలోని కన్నాల గ్రామపంచాయతీ పరిధిలో గల డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల వెనకాల ఉన్న ప్రభుత్వ భూమిని నిరుపేదలు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకునేందుకు కేటాయించాలని కోరుతూ మాజీ సర్పంచ్ అనిత శనివారం బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్‌కు వినతి పత్రం అందజేశారు. 112 సర్వే నెంబర్‌లో ప్రభుత్వ భూమి కబ్జాదారుల చేతిలో ఉందని, ఈ భూమిని కాపాడి పేదలకు కేటాయించాలని వినతి పత్రంలో సబ్ కలెక్టర్ మనోజ్‌ను కోరారు.

## రైతులు భూసార పరీక్ష చేయించుకోవాలి

**ఆదిలాబాద్, నవంబర్ 22 (ప్రభాత సమాచారం)**

ప్రతి రైతు తప్పనిసరిగా భూసార పరీక్షలు చేయించుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ స్వామి అన్నారు. రైతులు భూసారానికి అనుగుణంగా ఎరువులను వాడితే అధిక దిగుబడులను పొందవచ్చని తెలిపారు. ఆదిలాబాద్ జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో భూసార పరీక్షల కిట్‌లను ఏఈఓలకు శనివారం అందజేశారు. ఈ మేరకు భూసార పరీక్షలపై వారికి శిక్షణ ఇచ్చారు.

# గిరిజన సంక్షేమ శాఖ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి

**జైనూర్, నవంబర్ 22 (ప్రభాత సమాచారం)**



గిరిజన సంక్షేమ శాఖ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నామని టీఎస్‌టీడబ్ల్యూటీయూ జిల్లా అధ్యక్షుడు రాథోడ్ రవీందర్ అన్నారు. జైనూర్ డివిజన్‌లోని గిరిజన సంక్షేమ పాఠశాలల్లో శనివారం టీఎస్‌టీడబ్ల్యూటీయూ సభ్యత్వ నమోదు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతు ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారమే లక్ష్యంగా నిరంతం కృషి చేస్తుందన్నారు. జిల్లా మహిళా కార్యదర్శి దుర్వ శైలజ మాట్లాడుతూ గిరిజన సంక్షేమ శాఖలో పని చేస్తున్న ఉపాధ్యాయులు వంద శాతం మాతృ సంఘంలో సభ్యత్వాలు నమోదు చేసుకుంటున్నారని తెలిపారు. కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా కోశాధికారి కుడిమెత అనంత్, రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షుడు శంకర్, సభ్యులు చాహకటి శ్యాంరావ్, ప్రేందాస్, లక్ష్మి, పంచపూల, లక్ష్మీనారాయణ, మోహన్, అనిత, గజానంద్, గణపత్, విజేందర్, ఘాగ్ర, బుచ్చిరాం, పార్తిరాం, గణపత్ తదితరులు పాల్గొన్నారు. లింగాపూర్ గ్రామంలో గిరిజన సంక్షేమ శాఖ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారమే ధ్యేయమని టీఎస్‌టీడబ్ల్యూటీయూ జిల్లా అధ్యక్షుడు రాథోడ్ రవీందర్ అన్నారు. సంఘం జిల్లా కమిటీ సభ్యులతో మండలంలోని పాఠశాలల్లో సభ్యత్వ నమోదు చేశారు. కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా కోశాధికారి కుడిమెత అనంత్ పార్వతి, వసంత్‌రావు తదితరులు పాల్గొన్నారు. అనంతరం కెరమెరి మండలంలోని మోడి, హట్ట, అనార్‌పల్లి గ్రామాల్లో శనివారం టీఎస్‌టీడబ్ల్యూటీయూ సభ్యత్వ నమోదు చేపట్టారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## రైతాంగానికి సాగునీరు అందించడమే లక్ష్యం

**లోకేశ్వరం, నవంబర్ 22 (ప్రభాత సమాచారం)**



మండలంలోని రాజుర గ్రామానికి రైతాంగానికి సాగునీరు అందించడమే లక్ష్యంగా ముందుకు సాగనున్నట్లు ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ తెలియజేశారు 63 లక్షల రూపాయల నిధులతో లోకేశ్వరం నుండి రాజుర వరకు.గడ్డన్న వాగు ప్రాజెక్టు ప్రధాన కాలువ మరమ్మత్తులు, తూముల నిర్మాణాన్ని ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రాజుర వరకు సాగునీటిని అందించడమే తన ధ్యేయమన్నారు.ప్రాజెక్టు నీటిని సక్రమంగా వాడుకుంటే రైతులకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందన్నారు.ఈ సందర్భంగా ఆయకట్టు రైతులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు చెప్పి,ఘన స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం




**ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

**ఆదిలాబాద్, నవంబర్ 22 (ప్రభాత సమాచారం)**

బాధిత కుటుంబ సభ్యులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ పోలీసు సహాయ సహకారాలు అందిస్తామని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ హామీ ఇచ్చారు. శనివారం స్థానిక పోలీసు ముఖ్య కార్యాలయంలో జూన్‌లో ఇచ్చోడ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వర్తిస్తున్న హెడ్ కానిస్టేబుల్ నాగేశ్వం రావు అనారోగ్యంతో మృతి చెందారు. ఈ సందర్భంగా ఆయన భార్య అనసూయ, కుమారుడు చందులను పోలీసు ముఖ్య కార్యాలయానికి ఆహ్వానించి, వారి బాగోగులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వం ద్వారా కార్పస్ ఫండ్‌లో వచ్చిన లక్ష రూపాయల చెక్కును వారికి అందజేశారు. ఎలాంటి సందర్భంలోనైనా జిల్లా పోలీసు యంత్రాంగం సహాయ సహకారాలు అందిస్తుందన్నారు. ప్రభుత్వ ద్వారా వచ్చే ఇతర ప్రయోజనాలను త్వరగా అందేలా చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ సురేందర్ రావు పాల్గొన్నారు.

## కన్న కొడుకుపై తండ్రి గొడ్డలితో దాడి

**రెబ్బెన, నవంబర్ 22 (ప్రభాత సమాచారం)**

డబ్బుల కోసం కన్న కొడుకుపై తండ్రి గొడ్డలితో దాడి చేసిన ఘటన రెబ్బెన మండలంలో చోటుచేసుకుంది. ఎస్సై వెంకట కృష్ణ తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రానికి చెందిన కిషన్‌పై తండ్రి శంకర్ నాయక్ డబ్బులు ఇవ్వడం లేదని గొడ్డలితో దాడి చేశారు. బాధితుడి ఫిర్యాదు మేరకు శంకర్ నాయక్‌పై శనివారం కేసు నమోదు చేసినట్లు తెలిపారు.



## ఎన్ఎంఎంఎస్ పరీక్షకు ఏర్పాట్లు

**నిర్మల్, నవంబర్ 22 (ప్రభాత సమాచారం)**

నేడు జరిగే నేషనల్ మీన్ కం మెరిట్ స్కాలర్షిప్ పరీక్షకు నిర్మల్ జిల్లాలో ఏర్పాట్లు పూర్తి అయినట్లు నిర్మల్ జిల్లా విద్యాధికారి దర్శనం భోజన్న తెలిపారు. జిల్లాలోని 84 ప్రభుత్వ, జడ్పీ పాఠశాలల నుండి 1043 మంది విద్యార్థులు ఈ పరీక్షకు హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ పరీక్ష కొరకు ఖానాపూర్‌లో బాలికల పాఠశాల, నిర్మల్‌లో జిమిరాస్పేట్ పాఠశాల, కస్బా పాఠశాల, భైంసాలో ఆశ్రమ బాలికల పాఠశాల, ప్రభుత్వ బాలుర పాఠశాలలో పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలియజేశారు. ఈ పరీక్ష ఉదయం 9:30 నుండి మధ్యాహ్నం 12:30 వరకు జరుగుతున్నదని వెల్లడించారు. పరీక్ష రాసే అభ్యర్థులు తమ పరీక్ష కేంద్రాలకు అరగంట ముందుగానే చేరుకోవాలని సూచించారు. ఒక నిమిషం కూడా ఆలస్యమైతే అనుమతించే ప్రసక్తి లేదని వెల్లడించారు. ప్రత్యేకంగా ఫ్లయింగ్ స్క్వాడ్స్, సిట్టింగ్ స్క్వాడ్, సెంటర్ లేవల్ అబ్జర్వర్ లతోపాటు చీఫ్ సూపరిండెంట్, డిపార్ట్మెంట్ అధికారులను నియమించినట్లు తెలిపారు. పరీక్ష జరిగే సమయంలో ఆయా పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందని జిరాక్స్ సెంటర్లన్నీ మూసి వేయబడి ఉంటాయని వెల్లడించారు. విద్యార్థుల సౌకర్యార్థం పరీక్ష కేంద్రాలలో మెడికల్ సిబ్బంది ఉంటారని చెప్పారు. పరీక్ష కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు కూడా ఏర్పాటు చేసినట్లు తెలియజేశారు.

## ఆదర్శ పాఠశాలలో భారత్ శ్రేష్ఠ కార్యక్రమం

**ముథోల్, నవంబర్ 22 (ప్రభాత సమాచారం)**

మండల కేంద్రం కుంటాలలోని ఆదర్శ పాఠశాల కళాశాలలో ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ప్రిన్సిపల్ ఏత్రాజ్ రాజు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను అలరించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.







# కాపీ కొట్టానని ఒప్పుకున్న బాలకృష్ణ

గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ కెరీర్‌లో బ్లాక్‌బస్టర్ హిట్‌గా నిలిచిన 'వీరసింహా రెడ్డి' చిత్రం గురించి అందరికీ తెలిసిందే. గోపీచంద్ మలినేని డైరెక్ట్ చేసిన ఈ సినిమా బాక్సాఫీస్ దగ్గర మాంచి మాస్ ఫీస్ట్ అందించింది. ఇక ఈ సినిమాలో బాలయ్య లుక్ ప్రేక్షకులను బాగా ఇంప్రెస్ చేసింది.అయితే, ఈ సినిమాలో బాలయ్య లుక్స్ కన్నడ హీరో శివరాజ్ కుమార్ నుండి కాపీ కొట్టారంటూ అప్పట్లో వార్తలు వినిపించాయి. కాగా, ఇదే వార్తలపై తాజాగా బాలయ్య స్పందించారు. 'అఖండ 2' ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌కు శివరాజ్ కుమార్ గెస్టుగా వచ్చారు. ఈ సందర్భంగా వీర సింహారెడ్డి చిత్రం కోసం శివరాజ్ నటించిన 'మఫ్టీ' సినిమా నుండి ఆయన లుక్‌ను కాపీ కొట్టామని బాలయ్య అన్నారు.దీంతో బాలయ్య చేసిన ఈ కామెంట్స్ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఇక 'అఖండ 2'లో ఆది పినిశెట్టి, సంయుక్త తదితరులు ఇతర ముఖ్య పాత్రల్లో నటిస్తున్నారు. ఈ సినిమాను బోయపాటి శ్రీను డైరెక్ట్ చేయగా డిసెంబర్ 5న గ్రాండ్ రిలీజ్‌కు రెడీ చేస్తున్నారు

# మృణాల్ అసంపూర్ణ ప్రేమకథ



కళాత్మక చిత్రాల దర్శకుడు సంజయ్ లీలా భన్సాలీ ఒక చిత్రానికి దర్శకత్వం వహించినా, లేదా నిర్మాతగా మద్దతు ఇచ్చినా దానిపై మార్కెట్లో అంతో ఇంతో ఫాలోయింగ్ ఉంటుంది. ప్రస్తుతం మృణాల్ ఠాకూర్, సిద్ధాంత్ చతుర్వేది జంటగా నటిస్తున్న మోడ్రన్ డే రొమాంటిక్ డ్రామా దో దీవానే సెహెర్ మే చిత్రానికి నిర్మాతగా భన్సాలీ మద్దతునిస్తున్నారు.ఈ చిత్రం 20 ఫిబ్రవరి 2026న ప్రేమికుల దినోత్సం అనంతరం విడుదలకు సిద్ధమవుతోంది. ఇది భన్సాలీ జానర్ కంటే భిన్నమైనది. ఆయనలా భారీతనం నిండిన సెట్లలో సాగే ప్రేమకథా చిత్రం కాదు. ఇది లైఫ్ లో సాగే డ్రామా, ఎమోషన్స్ తో ముందుకు సాగే ఒక అందమైన ప్రేమకథ. బహుశా మృణాల్ ఇంతకుముందు నటించేసిన సీతారామం మాడ్యూల్ ని అనుసరిస్తుందనే భావన తాజాగా భన్సాలీ బృందం రిలీజ్ చేసిన యానిమేటెడ్ విజువల్ వెల్లడించింది.ఇది నిజ జీవిత ప్రేమకథతో రూపొందిస్తున్న సినిమా అని కూడా చెబుతున్నారు. మృణాల్ ఈ చిత్రంలో తనదైన నటనతో మరోసారి అభిమానులను రంజింపజేస్తుందని అంచనా వేస్తున్నారు. సీతారామం, హాయ్ నాన్న తరహాలోనే ఈ కొత్త చిత్రం లైటర్ వెయిన్ సన్నివేశాలతో, ఘాఢమైన ఎమోషన్స్ తో సాగుతుందని చెబుతున్నారు. ఇటీవల మృణాల్ కి సీతారామం రేంజులో నటనకు ఆస్కారం ఉన్న పాత్రలలో అవకాశం లభించలేదు. ముఖ్యంగా హిందీ చిత్రాలలో తనకు ఎప్పుడూ అలాంటి స్కోప్ రాలేదు. ఇటీవలే విడుదలైన సన్ ఆఫ్ సర్దార్ 2లోను అంతగా ప్రాధాన్యత లేని రొటీన్ పాత్రలో కనిపించాల్సి వచ్చింది.హిందీ పరిశ్రమ చాలా కాలంగా తనను లైట్ తీస్కుంటూనే ఉంది. దీని కారణంగానే మృణాల్ చూపులు ఎప్పుడూ టాలీవుడ్‌పైనే ఉంటాయనడంలో ఎలాంటి సందేహం లేదు. ఒక సీతారామం, ఒక హాయ్ నాన్న తనకు గొప్ప పేరు తెచ్చిన సినిమాలు. మళ్లీ అలాంటి గుర్తింపు బాలీవుడ్ లో ఎప్పటికి సాధ్యమవుతుందో కూడా చెప్పలేని పరిస్థితి. అందుకే ఇప్పుడు `దో దీవానే సెహెర్ మే` హిందీ చిత్రసీమలో తనకు తొలి పెద్ద గుర్తింపునిచ్చే సినిమా అవ్వాలని మృణాల్ కలలు కంటోంది.ఈ చిత్రానికి `మామ్` ఫేం రవి ఉద్యవార్ దర్శకత్వం వహిస్తున్నారు. ఇటీవల విడుదల చేసిన యానిమేటెడ్ ఫస్ట్ లుక్ కవితాత్మకమైన ట్యూన్ తో రక్తి కట్టించింది. ఇది శశాంక్ - రోష్ని అనే అందమైన ప్రేమికుల జీవితానికి సంబంధించిన కథ. అద్భుతమైన కళాత్మక డ్రామాతో రక్తి కట్టిస్తుందని భావిస్తున్నారు. భన్సాలీ మద్దతుతో వస్తున్న సినిమా గనుక మృణాల్ పాత్రకు ప్రత్యేకత ఉంటుందని అంచనా వేస్తున్నారు.



## ఆ ముద్ర అవసరం లేదేమో!

'డ్రాగన్', 'కిష్కింధపురి', 'ది పెట్ డిటెక్టివ్', 'బైసన్'.. ఇలా ఈ ఏడాది ఐదుకు పైగా సినిమాలతో తెరపై సందడి చేసింది అందాల తార అనుపమ పరమేశ్వరన్. తన సహజమైన నటనతో కుర్రకారుని విశేషంగా ఆకట్టుకునే ఈ భామ... ఇటీవలే చిత్రపరిశ్రమలో పదేళ్లు పూర్తి చేసుకుంది. ఈ నేపథ్యంలోనే ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న అనుపమ తన సినీ ప్రయాణం గురించి కొన్ని ఆసక్తికర విషయాలను పంచుకుంది. "ఈ పదేళ్ల ప్రయాణం నాలో ఎన్నో మార్పుల్ని తీసుకొచ్చింది. ఈ మైలు రాయిని ఇప్పటికీ నమ్మలేకపోతున్నా. నిన్ననే సినీరంగంలోకి వచ్చినట్లు అనిపిస్తుంది. నటిని అవుతానని ఎప్పుడూ అనుకోలేదు. చాలా భయంతో ప్రారంభమైన నా కెరీర్‌కు.. ఈ పదేళ్ల ప్రయాణం ఆత్మవిశ్వాసాన్ని, బలంగా ఉండటం నేర్పింది.

2016లో 'అఆ'తో టాలీవుడ్‌లోకి వచ్చాను. తొలి అడుగులోనే నాపై అభిమానులు చూపించిన ప్రేమ గురించి మాటల్లో చెప్పలేను. అందుకే ఎప్పటికీ నాకు తెలుగు ప్రేక్షకులు ప్రత్యేకమే. నాకు అవకాశాలిచ్చిన దర్శకనిర్మాతలందరికీ కృతజ్ఞతలు. దీంతో పాటు ఈ మధ్యకాలంలో ఫస్ట్, సెకండ్ లీడ్ అని ముద్ర వేస్తుంటారు. కానీ ఈ పదాలన్నీ ఇప్పుడు అవసరం లేదేమో అనిపిస్తుంటుంది. 'ప్రేమమ్'లో నేను, సాయిపల్లవి, మడోన్నా.. మేము నటించిన ముగ్గురు మహిళా పాత్రలు కథకు చాలా కీలకమైనవి. నిజంగా ముఖ్యమైనది పాత్ర బలమే. నిడివికి కూడా ప్రాధాన్యం ఇవ్వన"ని చెప్పకొచ్చింది అనుపమ.

# 'రాజు వెడ్స్ రాంబాయి' హిట్ బొమ్మ



ఈ వారం థియేటర్స్ లో రిలీజ్ కి వచ్చిన పలు చిత్రాల్లో మంచి ప్రమోషన్స్ తో అటెన్షన్ ని అందుకున్న సినిమా రాజు వెడ్స్ రాంబాయి కూడా ఒకటి. పూర్తిగా దాదాపు కొత్త నటీనటులు తోనే వచ్చిన ఈ సినిమా ఒక సర్ప్రైజింగ్ హిట్ అని చెప్పాలి. పలువురు నోటెడ్ హీరోల సినిమాలు ఉన్నప్పటికీ సినిమా సాలిడ్ ఓపెనింగ్స్ ని అందుకోవడం విశేషం.అఖిల్ రాజ్ ఉద్దెమరి, తేజస్వీ రావు, శివాజీ రాజా, చైతు జొన్నలగడ్డ లు ప్రధాన పాత్రల్లో దర్శకుడు సాయిలు కంపాటి తెరకెక్కించిన ఈ రియల్ లైఫ్ లవ్ స్టోరీ వరల్డ్ వైడ్ 1.47 కోట్ల గ్రాస్ ని అందుకోవడం విశేషం. ఇది మాత్రం ఒక చిన్న సినిమా నుంచి ఆశ్చర్యకర ఓపెనింగ్స్ నెంబర్ అని చెప్పాలి. ఇక డే 2 కూడా మంచి బుకింగ్స్ ని ఈ సినిమా నమోదు చేస్తుంది. మరి వీకెండ్ కి ఈ సినిమా ఎలాంటి వసూళ్లు రాబడుతుందో చూడాలి.

# 'ఎకో' సోషల్ మీడియా సౌండ్ బాగుందిగా..?



మలయాళంలో రిలీజైన ప్రతి సినిమాపై సినీ ప్రియుల స్పెషల్ ఫోకస్ ఉంటుంది. ముఖ్యంగా అక్కడ డిఫరెంట్ కాన్సెప్ట్ తో వచ్చే సినిమాలకు సెపరేట్ ఫ్యాన్ బేస్ ఉంటుంది. భాషతో సంబంధం లేకుండా మలయాళ సినిమాలను మెజారిటీ సినీ లవర్స్ ఇష్టపడతారు. అందుకే ఆ సినిమాలకు విపరీతమైన క్రేజ్ ఏర్పడుతుంది. మలయాళంలో ఒక సినిమా బాగుంది అంటే సోషల్ మీడియాలో ఆ మూవీపై స్పెషల్ డిస్కషన్ జరుగుతుంది. లేటెస్ట్ గా ఎకో అనే సినిమా గురించి సోషల్ మీడియాలో సౌండ్ వినపడుతుంది.దింజిథ్ అయ్యథాన్ డైరెక్ట్ చేసిన ఎకో సినిమాలో సందీప్ ప్రదీప్, వినీత్, బిను పప్పు, బైనా నటించారు. మిస్టరీ థ్రిల్లర్ గా వచ్చిన ఈ సినిమా నిన్న శుక్రవారం ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఈ సినిమా చూసిన ఆడియన్స్ సర్ ప్రైజ్ అవుతున్నారు. ఒక మంచి థ్రిల్లర్ ఎక్స్ పీరియన్స్ ఇచ్చిన సినిమా ఇదంటూ సోషల్ మీడియాలో కామెంట్స్ చేస్తున్నారు.ఈ సినిమాతో పాటే పృథ్వీరాజ్ సుకుమారన్ నటించిన విలాయత్ బుద్ధ రిలీజైంది. సినిమాలో అతనొక స్మగ్లర్ గా నటించాడు. ఐతే ఈ సినిమా ట్రైలర్ చూసి చాలామంది పుష్పతో పోలుస్తూ కామెంట్ చేశారు. ఇక నిన్న రిలీజైన ఈ సినిమా ప్రేక్షకుల అంచనాలను అందుకోలేదు. ఐతే పోటీగా రిలీజైన ఎకో మాత్రం అంతటా పాజిటివ్ రివ్యూస్ తెచ్చుకుంది.పృథ్వీరాజ్ సినిమాతో పోటీ పడి మరీ ఆయన మీద విజయం సాధించారు ఎకో మూవీ టీం. ఐతే కొన్నిసార్లు చిన్న సినిమాలు కూడా స్టార్ సినిమాల మీద సత్తా చాటుతుంటాయి. పృథ్వీరాజ్ చేసిన విలాయత్ బుద్ధా ప్రయత్నం మిస్ ఫైర్ అయినట్టే అని తెలుస్తుంది. మలయాళంతో పాటు తెలుగులో కూడా క్రేజీ ప్రాజెక్ట్ లు చేస్తున్నాడు పృథ్వీరాజ్ సుకుమారన్. ఇప్పటికే ప్రభాస్ సలార్ లో వరద రాజ మన్నార్ రోల్ లో మెప్పించిన ఆయన నెక్స్ట సూపర్ స్టార్ మహేష్ వారణాసిలో కుంభ రోల్ లో అదరగొట్టబోతున్నారు.ఎకో డైరెక్టర్ దింజిత్ అయ్యథాన్ తన ఫస్ట్ సినిమా అమ్మినిప్పిల్లా తో ఇంప్రెస్ చేశాడు.



## అదనపు ఎస్పీ అడ్మిన్‌గా బాధ్యతలను స్వీకరించిన మౌనిక

**ఆదిలాబాద్, నవంబర్ 22 (ప్రభాత సమాచారం)**

రెండు రోజుల క్రితం రాష్ట్ర వ్యాప్తంగా పోలీసుల బదిలీలలో భాగంగా నల్గొండ జిల్లా దేవరకొండ ఏసీపీగా విధులు నిర్వహించి ఆదిలాబాద్ అదనపు ఎస్పీగా బదిలీ అయిన పి.మౌనిక శనివారం పోలీసు ముఖ్య కార్యాలయంలో అదనపు ఎస్పీ అడ్మిన్‌గా బాధ్యతలను స్వీకరించారు. పరిపాలన విధులు మరింత చురుకుగా, సులువుగా జరిగేలా చర్యలు చేపడతామన్నారు.

## మంచిర్యాల జిల్లాకు జాతీయస్థాయి గుర్తింపు

**మంచిర్యాల, నవంబర్ 22 (ప్రభాత సమాచారం)**

కేంద్ర జల శక్తి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయస్థాయి 6వ జల పురస్కారాలలో భాగంగా మంచిర్యాల జిల్లాకు జాతీయస్థాయిలో గుర్తింపు తీసుకువచ్చిన జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ కు జిల్లా వయోజన విద్యాశాఖ అధికారి పురుషోత్తం నాయక్, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి నీరటి రాజేశ్వరి, జిల్లా క్రీడా యువజన శాఖ అధికారి హనుమంత్ రెడ్డిలతో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. జాతీయ స్థాయి పురస్కారాలలో మొదటి 3 స్థానాలలో మంచిర్యాల జిల్లా స్థానం సంపాదించి అవార్డుతో పాటు 2 కోట్ల రూపాయల నగదు పురస్కారాన్ని పొందింది.

జలానికి జ్ఞానదీపం..దీపక్ గారికి వందనం!
మట్టిపూసిన నా మంచిర్యాల
నీటి బాటలో నడిచిందంతా,
జలధారలా సేవలందించి
జనహృదయాల్ని గెలిచారు మీరు.
"జల్ సంచయ్ – జన భాగిదారి"
అనేది మాట కాదు మార్గం,
ప్రజలతో చేతులు కలిపి
నీటి విలువ చాటి చూపిన జ్ఞానం.
వాగులు వర్షాల సిరులై
గ్రామాలు చైతన్య గీతాలై,
జలబంధాల జాగరణతో
పచ్చని ఆశలు మొలిచాయి.
అడుగు అడుగులో పట్టుదలతో
కృషి చేసిన ప్రమాణం,
ఆసరాగా నిలిచే పనులతో
ఆవిష్కృతమైంది విజయం.
జాతీయ వేదికపై నేడు
మన జిల్లాకే సత్కారం,
జల సేవలో మీ నిబద్ధతకు
ఈ అవార్డు అర్హతైన గౌరవం.
దీపమై వెలిగారు మీరు
దీపక్ గారి పేరుకు తగ్గట్టే,
నీటిని కాపాడిన సేవలకు
మనసారా అభినందనలు తెలుపుతున్నాం!
అభినందనలు శిరసావహం,
మరిన్ని విజయాలు మీ పథం!



# ప్రజల రక్షణ భద్రత జిల్లా పోలీసుల బాధ్యత



**భీంపూర్, నవంబర్ 22 (ప్రభాత సమాచారం)**

నేరాల అదుపునకు కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని అదనపు ఎస్పీ ఆపరేషన్ బి.సురేందర్ రావు తెలియజేశారు. ప్రజల భద్రత, రక్షణ జిల్లా పోలీసుల బాధ్యతగా అభివర్ణించారు. భీంపూర్ మండలంలోని వడూర్ గ్రామం లో ఉదయం 5 గంటల నుండి జిల్లా పోలీసులతో కమ్యూనిటీ కాంటాక్ట్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం ప్రజల రక్షణ భద్రతా చర్యల్లో భాగంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ ప్రజలు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడకూడదని తెలిపారు. రోడ్డుపై ప్రయాణించే సమయంలో ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించాలని సూచించారు. ఎట్టి పరిస్థితులను మాదకద్రవ్యాల బారిన పడకుండా వాటికి దూరంగా ఉండాలని గాంజాయి, గుడుంబా, లాంటివి జీవన విధానానికి ప్రాణహాని ని కలగజేస్తాయని తెలిపారు. ఈ కమ్యూనిటీ కాంటాక్ట్ నందు సరైన ధ్రువపత్రాలు లేనటువంటి 40 ద్విచక్ర వాహనాలను, రెండు ఆటోలను, రెండు టాటా ఏస్, ఒక మ్యాక్స్ తాత్కాలికంగా సీజ్ చేయడం జరిగిందని తెలిపారు. ఈ తనిఖీలలో ఎనిమిది బాటిల్ల దేశి దారు లభ్యమైందని, వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా ప్రస్తుతం సమాజంలో సైబర్ నేరాలు పెరిగిపోయిన నేపథ్యంలో ప్రజలు అప్రమత్తతో వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇచ్చోడ, జైనథ్ సిఐ జి శ్రావణ్, భీంపూర్ ఎస్ఐ విక్రమ్, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు గూడు కల్పించడమే లక్ష్యం

■ ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేష్ ■ గిరిజన లబ్ధిదారులకుత ఇండ్ల మంజూరు పత్రాల అందజేత



**ఆసిఫాబాద్, నవంబర్ 22 (ప్రభాత సమాచారం)**

పేదలకు గూడు కల్పించడమే కేంద్ర ప్రభుత్వ లక్ష్యమని ఆదిలాబాద్ ఎంపీ గోడెం నగేష్ అన్నారు. జిల్లా కేంద్రంలోని రైతు వేదికలో ఆసిఫాబాద్ ఎంపీడీవో శ్రీనివాస్ అధ్యక్షతన మండలంలోని పీవీటీజీ లబ్ధిదారులకు పీఎం జన్‌మన్ కింద ఇళ్ల మంజూరు పత్రాలను కలెక్టర్ వెంకటేష్ దోత్రే, అదనపు కలెక్టర్ దీపక్ తివారి, ఎమ్మెల్యే కోవ లక్ష్మితో కలిసి అందజేశారు. జిల్లా కేంద్రానికి వచ్చిన ఆయనకు జిల్లా కలెక్టర్ పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. అనంతరం ఎంపీ మాట్లాడుతూ పీఎం జన్‌మన్ ద్వారా ప్రతి పేద గిరిజనులకు ఇళ్లు అందించడమే లక్ష్యమన్నారు. ప్రస్తుతం విడతలో ఇళ్లు రాని వారికి భవిష్యత్‌లో అందించనున్నామని చెప్పారు. పీవీటీజీల అభివృద్ధికి వారి వారి గ్రామాల్లో కేంద్ర ప్రభుత్వ నిధులతో ఇప్పటికే మల్టీ పర్పస్ సెంటర్లను ఏర్పాటు చేశామని వివరించారు. వీటిలో అంగన్‌వాడీ, హెల్త్ సెంటర్, కమ్యూనిటీ హాల్, లైబ్రరీ లాంటి సేవలన్నీ ఒకే చోట లభిస్తున్నాయని అన్నారు. పేద గిరిజనులకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. అంతకు ముందు కలెక్టర్ వెంకటేష్ దోత్రే మాట్లాడుతూ జిల్లాలో 2,169 ఇళ్లు మంజూరు అయ్యాని తెలిపారు. వీటిలో అత్యధికంగా ఆసిఫాబాద్, తిర్యాణి మండలాలకు మంజూరైనట్లు తెలిపారు. ఇళ్ల నిర్మాణాలలో ఎక్కడైనా చిన్న చిన్న సమస్యలు ఉంటే వాటిని పరిష్కరించుకోవాలని సూచించారు. ఇళ్ల నిర్మాణానికి కావాల్సి అన్ని రకాల సౌకర్యాలను ప్రభుత్వం కల్పిస్తోందవని, సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎమ్మెల్యే కోవ లక్ష్మి మాట్లాడుతూ మండలంలో 543 ప్రతిపాదనలు పంపించామని 449 మంజూరయ్యాని చెప్పారు. మిగితావి కూడా మంజూరు చేయించడానికి ప్రయత్నం చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో జడ్పీ సీఈవో లక్ష్మీనారాయణ, హౌసింగ్ పీడీ ప్రకాష్, డీఈ వేణుగోపాల్, పీఏసీఎస్ చైర్మన్ అలీబీన్ అహ్మద్, మాజీ జడ్పీటీసీ నాగేశ్వరరావు, మాజీ ఎంపీపీ మల్లికార్జున్ పాల్గొన్నారు. తిర్యాణి మండలంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రతీ పేదవాడికి ఇల్లు ఇవ్వడమే కేంద్ర ప్రభుత్వ లభ్యమని, ఆదిమ గిరిజనులకు అన్ని వసతులు కల్పిస్తామని ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేష్ అన్నారు. తిర్యాణి మండలంలోని సుంగాపూర్ గ్రామ పంచాయతీలో పీవీటీజీ లబ్ధిదారులకు పీఎం జన్‌మన్ కింద నిర్వహించి ఇళ్ల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే కోవ లక్ష్మితో కలిసి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సుంగాపూరలోని కోలాం గిరిజనుల ఇంటి నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. అనంతరం లబ్ధిదారులకు పత్రాలు అందజేశారు.



## శాంతిభద్రతల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు

### నూతన ఎస్పీ నితికా పంత్

**ఆసిఫాబాద్, నవంబర్ 22 (ప్రభాత సమాచారం)**

శాంతి భద్రతల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని ఎస్పీ నితికా పంత్ పేర్కొన్నారు. ఆదిలాబాద్ యాపల్‌గూడ రెండో పోలీస్ బెటాలియన్ నుంచి బదిలీపై వచ్చిన నితికా పంత్ శనివారం ఉదయం జిల్లా కేంద్రంలోని పోలీస్ ప్రధాన కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లాలోని పోలీస్ అధికారులు ఎస్పీకి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలపారు. అంతకుముందు పోలీసుల గౌరవవందనం స్వీకరించారు. ఈ సంద ర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. సామాన్యులకు నిరంతరం అందుబాటులో ఉండి చట్టపరమైన సమస్యలు పరిష్కరించనున్నట్లు తెలిపారు. అక్రమ కార్యకలాపాలు, అసాంఘిక చర్యలకు పాల ్పడితే కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నిషేధిత మత్తు పదార్థాలను అరికట్టేందుకు పకడ్బం దీ చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఎవరినీ ఉపేక్షించబోమని హెచ్చరించారు. బాలికలు, మహిళల భద్రతకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని తెలిపారు. కాగా, గతంలో సంగారెడ్డి ఏఎస్పీగా, మేడ్చల్ డీసీపీగా, హైదరాబాద్ టాస్క్ ఫోర్స్ డీసీపీగా, ఆదిలాబాద్ బెటాలియన్ కమాండెంట్‌గా నితికా పంత్ విధులు నిర్వర్తించారు. కొత్త జిల్లా ఏర్పాటు అనంతరం ఇప్పటివరకు తొమ్మిదిమంది ఎస్పీలు ఇక్కడ విధులు నిర్వహించారు. తాజాగా తొలి మహిళా ఎస్పీగా నితికా పంత్ బాధ్యతలు స్వీకరించడం గమనార్హం.

## ఉరివేసుకొని మహిళ ఆత్మహత్య



**సోన్, నవంబర్ 22 (ప్రభాత సమాచారం)**

సోన్ మండలంలోని కడ్తాల్ గ్రామానికి చెందిన నాగవ్వ(55) అనే గృహిణి శనివారం ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్టు సోన్ పోలీసులు తెలిపారు. కొన్ని రోజులుగా కడుపు నొప్పితో బాధపడుతున్న ఆమె వివిధ ఆస్పత్రిలో చికిత్స చేయించుకున్నప్పటికీ రోగం తగ్గకపోవడంతో మానసిక ఆందోళన చెందిన నాగప్ప ఇంట్లోనే పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదులకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై వివరించారు.

## కిలోమీటర్ల మేర బారులు

**ఇంద్రవెల్లి, నవంబర్ 22 (ప్రభాత సమాచారం)**

ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో మొక్కజొన్న కొనుగోలు చేస్తున్నారు. ఈ మేరకు సమాచారం తెలుసుకున్న వివిధ గ్రామాలకు చెందిన రైతులు శనివారం ట్రాక్టర్లు, ఎడ్లబండ్లలో భారీ లోడింగ్‌తో తరలివచ్చారు. మార్కెట్ యార్డు మెయిన్ గేట్ నుంచి రోడ్డుకు ఓ పక్కన కిలో మీటర్ల మేర వాహనాలు నిలిచాయి. మార్క్‌ఫెడ్ ద్వారా మద్దతు ధర రూ.2400 కొనుగోలు చేస్తుంటే.. వ్యాపారస్తులు, దళారులు రూ.1700 నుంచి రూ.1800లకే కొనుగోలు చేస్తున్నారు. దీంతో రైతులు మార్కెట్ యార్డులోని ప్రభుత్వ కొనుగోలు కేంద్రంలో పంటను అమ్ముకోవడానికి తరలివస్తున్నారు. మంచి ధర లభించడం, తూకం వేయడంలో ఆలస్యం కావడంతో వాహనాలు భారీగా నిలిపోతున్నాయి.





## లింక్ క్లిక్ చేశాడు.. రూ.1.34 లక్షలు మాయం

**జన్నారం, నవంబర్ 22 (ప్రభాత సమాచారం)**

సైబర్ నేరాగాళ్ల వలలో చిక్కుకొని ఓవ్యక్తి రూ.1,34,500 పోగొట్టుకున్నాడు. ఈ ఘటన మంచిర్యాల జిల్లా జన్నారం మండలం టీజీపల్లి గ్రామంలో జరిగింది. గ్రామానికి చెందిన ముత్యం సతీశ్ తెలిపిన వివరాల ప్రకారం.. తన మొబైల్‌కు కస్టమర్ సర్వీస్ యాప్ నుంచి ఓ లింక్ వచ్చింది. ఆ లింక్‌ను ఓపెన్ చేయకుండానే రూ.1.24 లక్షలు కోల్పోయినట్లు చెప్పారు. దీంతో సతీశ్.. బ్యాంకుకు వెళ్లి అధికారులతో మాట్లాడుతుండగానే మరో రూ.10,500 ఖాతా నుంచి బదిలీ అయినట్లు తెలిపారు. పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు.









# ధర్మ యుద్ధానికి నడుం బిగించిన అడవి బిడ్డలు

- నేడు ఉట్నూర్‌లో ఆదివాసీల ధర్మ యుద్ధ మహాసభ
- భారీగా తరలిరానున్న ఆదివాసులు
- ఉట్నూర్‌లో పటిష్టమైన పోలీసు బందోబస్తు
- అడగడుగునా పోలీసు నిఘా
- ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా వాహనాల దారి మళ్లింపు
- భారీ వాహనాల రాకపోక 6 గంటల వరకు నిషేధం

**(ప్రభాత సమాచారం ప్రత్యేక ప్రతినిధి)**

ధర్మ యుద్ధానికి అడవి బిడ్డలు నడుం బిగించారు. చాలాకాలం నుంచి కార్చిచుల్లా రగులుతున్న సమస్యను పరిష్కరించాలని ధర్మ యుద్ధానికి సిద్ధమయ్యారు. చట్టబద్ధతలేని లంబాడాలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలన్న ఏకైక డిమాండ్‌తో ఆదివారం ఉట్నూర్‌లో ఆదివాసుల ధర్మ యుద్ధం పేరిట  ఆదివాసి సంఘాల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో బహిరంగ సభ నిర్వహిస్తున్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నలుమూలల నుంచి ఆదివాసులు సభకు తరలిరానున్నారు. ఉట్నూర్ లోని ఎంపీడీవో మైదానంలో ఈ బహిరంగ సభ నిర్వహిస్తున్నారు ఆదివాసి 9 తెగల వారిని భారీ ఎత్తున సభకు తరలించేందుకు గత పక్షం రోజుల నుంచి సమన్వయ కమిటీ ప్రచారం నిర్వహించింది. సభకు భారీ ఎత్తున ఆదివాసులు రానుండడంతో పోలీస్ శాఖ అప్రమత్తమైంది. ఉట్నూర్ పట్టణంలో భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా పోలీసులు నిఘా పెంచారు. జిల్లా నలుమూలల నుంచి సభకు ఆదివాసులు వస్తుండడంతో ట్రాఫిక్ సమస్యలు తప్పకుండా ఉట్నూర్ గుండా వెళ్లే చిన్న వాహనాలకు  దారి మళ్ళించారు. భారీ వాహనాల రాకపోకలను  ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు నిషేధించారు.

**ట్రాఫిక్ డైవర్షన్...**

మంచిర్యాల నుంచి ఆదిలాబాద్, ఆదిలాబాద్ నుంచి మంచిర్యాల వెళ్లే భారీ వాహనాలు ఉట్నూర్ కు రాకుండా నిర్మల్ మీదుగా వెళ్లాలని పోలీసులు సూచించారు మంచిర్యాల నుంచి ఆదిలాబాద్ కు మోటార్ సైకిల్,కారు  ఆటోలో వెళ్లే ప్రజలు  ఉట్నూరులోని  నవోదయ నగర్ ఎక్స్ రోడ్ నుంచి పోలీస్ స్టేషన్ గోపయ్య చెరువు మినీ ట్యాంక్ బండ్ మీదుగా ఓల్డ్ ఉట్నూర్ నుంచి వెళ్లాలని సూచించారు.

**సభకు వచ్చేవారి వాహనాల పార్కింగ్‌కు ప్రత్యేక స్థలాలు...**

ఆదివాసుల మీటింగ్ దృష్ట్యా  నార్నూర్, గాదిగూడ, జైనూర్, ఆసిఫాబాద్ వైపు నుండి ఆదివాసుల మీటింగ్ కు తీసుకువచ్చే వాహనాలను ఉట్నూర్ ఎక్స్ రోడ్ వైపు నుండి కాకుండా ఓల్డ్ ఉట్నూర్ బైపాస్ రోడ్డు ద్వారా తీసుకువచ్చి ఓల్డ్ ఉట్నూరులో గల అంబేద్కర్ పార్కింగ్ ప్లేస్ లో పార్కు చేయాలి.  అదేవిధంగా ఆదిలాబాద్ వైపు నుండి మీటింగ్ కు తీసుకువచ్చే వాహనాలను ఓల్డ్ ఉట్నూర్ లోని రామాలయం దగ్గర గల పార్కింగ్ ప్లేస్ లో,కోర్టు ప్రక్కనగల యమునా వాటర్ ప్లాంట్ పార్కింగ్ ప్లేస్ లో తమ వాహనాలను పార్కు చేయాలి. అదేవిధంగా మంచిర్యాల వైపు నుండి మీటింగ్ కు తీసుకువచ్చే వాహనాలను సెయింట్ పాల్ స్కూల్ వెనకాల గల పార్కింగ్ ప్లేస్, నవోదయ నగర్ ఎక్స్ రోడ్ పార్కింగ్ ప్లేస్, ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ ప్రక్కనగల పార్కింగ్ ప్లేస్ లలో పార్క్ చేయాలి. అదేవిధంగా కేబి కాంప్లెక్స్ నుండి సెయింట్ పాల్ స్కూల్ వరకు ఎలాంటి వాహనాలకు ప్రవేశం ఉండదు, నడిచి వెళ్లే వారికి మాత్రమే ప్రవేశం ఉంటుంది.



## మహిళా అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

### ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

**జన్నారం, నవంబర్ 22 (ప్రభాత సమాచారం)**

మహిళల అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మబొజ్జు పటేల్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో రైతు వేదికలలో మహిళలకు ప్రభుత్వం ద్వారా అందించిన ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం సాధిధికారత కోసం కృషి చేస్తుందన్నారు. మహిళల కోసం చేపట్టిన ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జిల్లాలకు కాంగ్రెస్ రథ సారథుల నియామకం

- ఎమ్మెల్యే వెడ్మ భోజ్జు పటేల్‌కు దక్కిన నిర్మల్ జిల్లా డిసిసిపీఠం
- ఆదిలాబాద్ జిల్లా డిసిసి అధ్యక్షుడిగా డాక్టర్. నరేష్ జాదవ్
- కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా డిసిసి అధ్యక్షురాలిగా ఆత్రం సుగుణ
- మంచిర్యాల జిల్లా డిసిసి అధ్యక్షులుగా పిన్నింటి రఘునాథ్ రెడ్డి
- ఉత్తర్వులు జారీ చేసిన కాంగ్రెస్ పార్టీ అదిష్టానం









**(ప్రభాత సమాచారం ప్రత్యేక ప్రతినిధి)**

జిల్లా కాంగ్రెస్ కమిటీ లకు కొత్త అధ్యక్షులను నియమిస్తూ అఖిల భారత కాంగ్రెస్ పార్టీ ఉత్తర్వులు జారిచేసింది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని నాలుగు జిల్లాకు డిసిసి అధ్యక్షులను నియమించారు. పోస్టుల భర్తీలో గిరిజనులకు ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చారు. నాలుగింటిలో మూడు జిల్లాల్లో గిరిజనులకు అవకాశం ఇచ్చారు. ఈ సారి పాత వారికి కాకుండా కొత్త వారికి అవకాశం ఇచ్చారు. ఎఐసిసి ఆదేశాల మేరకు రాష్ట్ర పార్టీ వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ కనుసన్నల్లో పార్టీ క్షేత్రస్థాయి కార్యకర్తలు ఊహించినట్లుగానే డిసిసి అధ్యక్షుల భర్తీ జరిగింది. ఆదివాసులు ఎక్కువగా ఉండే ఈ జిల్లాలో ఇద్దరు ఆదివాసీ నేతలకు మరొక లంబాడనేతకు డిసిసి అధ్యక్ష పదవులు ఇచ్చారు. ఒక ఓసి నేతకు అవకాశం ఇచ్చారు. నిర్మల్ జిల్లా డిసిసి అధ్యక్ష పదవి ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ భోజ్జు పటేల్ కు దక్కింది. ఆదిలాబాద్ పార్లమెంట్ పరిధిలో ఆయనకు కాంగ్రెస్ పార్టీ కు ఏకైక ఎమ్మెల్యే. గతంలో ఆయన ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడిగా, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా పనిచేసారు. గత ఎన్నికల్లో ఖానాపూర్ నియోజకవర్గం నుంచి పోటీ ఎమ్మెల్యే గా విజయం సాధించారు. పీసీసీ ప్రధాన కార్యదర్శిగా కూడ కొనసాగుతున్నారు. ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా డాక్టర్ నరేష్ జాదవ్ నియమితులయ్యారు. గతంలో ఆయనకు ఆదిలాబాద్ నుంచి ఎంపీగా పోటీచేసి ఓడిపోయారు. సీనియర్ నాయకుడు కావడం వల్లనే ఆయనకు ఈ పదవి దక్కింది. కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా అధ్యక్షురాలిగా ఆత్రం సుగుణను నియమించారు. ఆమె ప్రస్తుతం టిపీసీసీ ఉపాధ్యక్షురాలిగా కొనసాగుతుంది. గత పార్లమెంట్ ఎన్నికల్లో ఆదిలాబాద్ నుంచి పోటీచేసి ఓడిపోయారు. మంచిర్యాల జిల్లా డిసిసి అధ్యక్షుడిగా పిన్నంటి రఘునాథ్ రెడ్డి ని నియమించారు. రఘునాథ్ రెడ్డి సుదీర్ఘకాలంగా పార్టీలో సేవాలందిస్తున్నారు. ఫుట్ బాల్ క్రీడాకారుడైన ఈయన ఎన్ఎస్ యు ఐ, యూత్ కాంగ్రెస్ లలో సుదీర్ఘ కాలం పనిచేసారు. మంత్రి వివేక్ ఎమ్మెల్యే వినోద్‌ల సహకారాలతో ఆయనకు అవకాశం దక్కినట్లు పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతుంది.




# అర్హులందరికీ ఇందిరమ్మ మహిళా శక్తి చీరలు

### ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

**ఖానాపూర్, నవంబర్ 22 (ప్రభాత సమాచారం)**

పెంబి, కడెం, దస్తురాబాద్ మండలాలకు చెందిన మహిళలకు "మహిళా ఉన్నతి తెలంగాణ ప్రగతి" పేరిట ఇందిరమ్మ మహిళా శక్తి చీరలను ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ భోజ్జు పటేల్ శనివారం పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి  రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నారని తెలిపారు. ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా



రాష్ట్రవ్యాప్తంగా మహిళలకు ఇందిరమ్మ మహిళా శక్తి పేరిట చీరలు అందజేస్తున్నామని చెప్పారు. రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి చీర ఇస్తామని, మహిళా సంఘాల్లో లేని వారికి కూడా పంపిణీ జరుపుతామని స్పష్టం చేశారు. ప్రజా ప్రభుత్వంలో పేదల అభ్యున్నతే లక్ష్యమని, అందుకే అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని ఎమ్మెల్యే గుర్తుచేశారు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, ఆరోగ్యశ్రీ పరిమితిని 10 లక్షలకు పెంపు, కొత్త రేషన్ కార్డుల మంజూరు వంటి పథకాలు ప్రజలకు అందుబాటులో ఉన్నాయని వివరించారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా సన్నం బియ్యం పంపిణీ తెలంగాణలో మాత్రమే జరుగుతున్నదని పేర్కొన్నారు. అలాగే ప్రజల సొంత ఇల్లు కల నెరవేరేందుకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు ప్రక్రియ వేగంగా సాగుతోందని, నియోజకవర్గంలో నిర్మాణాలు కూడా ముందుకు సాగుతున్నాయని తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ భూషన్, మాజీ మున్సిపల్ చైర్మన్ సత్యం, పాక్స్ చైర్మన్ రమేష్ రావు,పార్టీ అధ్యక్షులు దయానంద్, సప్నిల్ రెడ్డి, మల్లేష్ పాల్గొన్నారు.